





పరదా తీయని జగన్ : కోరుకొండలో బస్ లోపల నుంచే అభివాదం

జగన్ పాతపాటే

- నీరసంగా ప్రసంగం.. కొత్త హామీల ఊసేలేదు
- జగన్ ప్రసంగం .. జనం తిరుగుముఖం
- కోరుకొండలో సీఎం సిద్ధం సభ

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)/కోరుకొండ/రాజానగరం/సీతానగరం, మే 7: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగం చప్పగా సాగింది. రాజానగరం వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎదుట ప్రధాన వీధిలో మంగళవారం సిద్ధం సభ జరిగింది. ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో అత్యధికంగా జనాన్ని తరలించారు. ఒక్కో మండలానికి 50కిపైగా బస్సులు వేసినట్టు చెబుతున్నారు. ఉదయం 10.30 గంటలకే సీఎం జగన్ సభ ఆరంభమవుతుందని చెప్పినా గంట ఆలస్యంగా 11.30 గంటలకు ఆయన ప్రసంగం మొదలైంది. 3 గంటల పాటు మండుటెండలో ప్రజలు అల్లాడిపోయారు. సీఎం జగన్ ప్రసంగం ప్రారంభించిన వెంటనే వెనుదిరిగి బస్సుల వద్దకు వెళ్లిపోయారు.జగన్ ప్రసంగంలో ఐదేళ్లలో తానెంతో చేశానని చెప్పడమే కానీ, ఒక కొత్త పథకం ఊసు ఎత్తలేదు. పాత పాటే పాడారు. చంద్రబాబుపై విమర్శలకు బాగా సమయం కేటాయించారు. తనను దెబ్బతీయడానికి సూపర్‌సిక్స్ మేనిఫెస్టో తెచ్చారని, అది అబద్ధాల మేనిఫెస్టో అని ఆయన చెప్పడానికి ప్రయత్నించారు. 1న పింఛన్లు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా చంద్రబాబువల్లే సకాలంలో ఇవ్వలేదని ఆరోపించారు. కోరుకొండ ఊరులోని ఇళ్లు, షాపులు, భూములకు రిజిస్ట్రేషన్లు లేని సంగతి తెలిసిందే. ఎక్కువ భూములు దేవస్థానానికి చెందడంవల్ల గత ఎన్నికల ముందు రిజిస్ట్రేషన్లు చేయిస్తామని మాటిచ్చారు. కానీ ఎవరూ ఊహించకుండా ఎన్నికల షెడ్యూల్ ముందుగానే వచ్చేయడంవల్ల వీటి పని మధ్యలో ఆగిపోయిందని, తాను మళ్లీ నెగ్గిన తర్వాత పూర్తి చేస్తానని ప్రకటించడం గమనార్హం. ఇక్కడ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను గెలిపిస్తే ఏకంగా రాజా తల్లి, తమ్ముడుతో పాటు రాజా, గణేష్ సతీమణులు కలిపి మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలుగా పనిచేస్తారని చెప్పడం చర్చనీయాంశమైంది. వైసీపీకి ఓటు వేస్తేనే పథకాలు కొనసాగుతాయన్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో బస్సులు ఆపేయడంతో జనం నడవడానికి ఇబ్బంది పడ్డారు. జగన్ ప్రసంగం మొదలు పెట్టగానే చాలా మంది తిరుగుముఖం పట్టారు. సీఎం ప్రసంగం ముగించే సమయంలో గాలి, వాన ఆరంభమైంది. సీఎం సభ కారణంగా కోరుకొండలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ నిలిపివేశారు. దీంతో కోరుకొండ, జంబూపట్నం గ్రామస్తులు అవస్థలు పడ్డారు. సిద్ధం సభకు వచ్చిన సీతానగరం మండలం సింగవరం గ్రామానికి చెందిన మోర్త శ్యామ్‌కుమార్ వానకు తడవకుండా ఉండడానికి అంబేద్కర్ విగ్రహం శ్లాబ్ కిందకు వెళ్లగా అది కూలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు పృథ్వీరాజ్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు.



ఉండలేం..వినలేం : సభ జరుగుతుండగానే బస్టాండ్ వద్దకు చేరిన జనం

పేదింటికి

జగన్ చెద!



మూడు..గూడు : నిడదవోలులో శిథిలావస్థకు చేరిన టిడ్కో ఇళ్లు

పేదింటిని జగన్ దగా చేశాడు.. కక్షతో చెదలు పట్టించాడు.. ఐదేళ్ల కిందట తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 80 నుంచి 90 శాతం నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయించాడు.. నాలుగేళ్ల తరువాత తాపీగా ఎన్నికల వేళ లబ్ధిదారులకు ఇచ్చారు. ఏదో అంతా మేమే చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు.. అసలు విషయం చూస్తే.. అధికారం చేపట్టిన వైసీపీ కేవలం టీడీపీ ప్రభుత్వం కట్టిందన్న కక్షతో ఆ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నాలుగేళ్ల పాటు ఆటలాడుకుంది. దాంతో గోడలు పగుళ్లివ్వడం, విద్యుత్ వైర్లు, పరికరాలు చోరీకి గురికావడం, గుమ్మాలు, ఇతర సామగ్రి దెబ్బతినడం వంటివి చోటుచేసుకున్నాయి. ఇప్పుడు అపార్ట్‌మెంట్లల్లోకి గృహప్రవేశం చేసినవారు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. సౌకర్యాలు లేక, దుర్గంధపూరిత వాతావరణంలో ఉండలేక అవస్థలు పడుతున్నారు.

- పేదల గూడు.. వైసీపీ నిర్లక్ష్యం చూడు
- టీడీపీ కట్టిందన్న కక్షతో తీవ్ర నిర్లక్ష్యం
- శిథిలమవుతున్న టిడ్కో అపార్ట్‌మెంట్లు
- సొంతిల్లు సమకూరిందన్న ఆనందం ఆవిరి
- లబ్ధిదారుల అవస్థలు
- వైసీపీ పగ ఫలితమిది



పిఠాపురాన వసతుల లేమి..

పిఠాపురం, మే 7: పేదలను జగన్ దగా చేశాడు.. ఒక్క ఛాన్స్ అంటే నమ్మి గెలిపిస్తే వారికే పంగనామాలు పెట్టాడు. పూర్తయిన ఇళ్లకు నాలుగేళ్ల చెదలు పట్టించాడు.. చివరికి రేపుమాపూ అంటూ ఎన్నికల వేళ నాలుగేళ్ల తరువాత ఇచ్చాడు. అయితే ప్రస్తుతం కొంత మంది పేదల్లో సొంతింటిలోకి వచ్చామన్న ఆనందం మచ్చుకైనా కానరావడం లేదు. అద్దె ఇంట్లోనే ఉంటే బాగుండేది. లక్షలాది రూపాయలు వడ్డీ రూపంలో నష్టపోయి కష్టాలు కొని తెచ్చుకున్నామన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని టిడ్కో అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారందరి పరిస్థితీ ఇదే. కనీస నిర్వహణ లేక.. సమస్యలు ఎవ్వరు పట్టించుకోక వారు ఇబ్బందులకు గురవుతున్నారు. పిఠాపురం-గోర్స రోడ్డులో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 864 అపార్ట్‌మెంట్లు నిర్మించారు. వీటిని మూడు రకాల విస్తీర్ణాల్లో నిర్మించి లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో అపాకేటాయించారు.ఈలోగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాలుగేళ్ల పాటు వాటిని పట్టించుకోకుండా వదిలేశారు. ఇటీవల 441 మంది లబ్ధిదారులు రుణాలు పొందేందుకు అర్హత పొందగా, అందులో 350 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి అపార్ట్‌మెంట్లు అప్పగించారు. కనీస వసతుల్లే ఇబ్బందులు పడుతున్నారు.



రాజమహేంద్రవరంలో దగా..దగా..

రాజమహేంద్రవరం మే 5 (ఆంధ్రజ్యోతి): గత టీడీపీ హయంలో పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించడంలో వైసీపీప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఇళ్ళు 2019లోనే పూర్తయినా లబ్ధిదారులకు ఇటీవలే కొన్ని అప్పగించారు. మౌలిక సదుపాయాలు పూర్తి కాలేదు. ఇళ్ళలోకి దిగకుండానే బ్యాంక్ వాయిదాలు చెల్లించాలి నోటీసులు ఇస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 16,304 నిర్మించగా ఇంత వరకు వంద మంది మాత్రమే ఇళ్ళలో ఉన్నారు. ఇళ్ళలో లేనివారికి బ్యాంక్ నోటీసులివ్వడం గమనార్హం. నిడదవోలు 1158 ఇళ్లు, కొవ్వూరులో 480 ఇళ్లు నిర్మించినా లబ్ధిదారులకు అప్పగించలేదు.

అల్లవరంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

అల్లవరం, మే 7: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులోని టిడ్కో భవనాల్లో సమస్యలు తిష్టవేశాయి. ఇక్కడ రూ.113 కోట్లతో 2019 ఫిబ్రవరి 9న టిడ్కో భవనాలు ప్రారంభించారు. 1,632 కుటుంబాలు నివసించేలా భవనాలు నిర్మించినా 545 కుటుంబాలు మాత్రమే నివసిస్తున్నాయి. తాగునీటి సమస్య అధికంగా ఉంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు పారట్లేదు. వర్షాకాలంలో వైనతేయ వరదనీరు పోటెత్తడంతో రోడ్లు మునుగు తున్నాయి. సి-6 భవనంలో స్లాబ్ లీకేజీ అవుతోంది. అసాంఘిక కార్యకలపాలకు కొన్ని ప్లాట్లు అడ్డాగా మారాయి.

పెద్దాపురం, సామర్లకోటలో ఇళ్లెప్పుడిస్తారో..

సామర్లకోట/పెద్దాపురం, మే 7 : పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం,సామర్లకోట పట్టణాల్లో 4,368 టిడ్కో గృహాలు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయి. రెండు పట్టణాల్లోనూ లబ్ధిదారులు గత ప్రభుత్వ హయాంలోనే సాముూహిక గృహప్రవేశాలు చేసుకున్నారు. ఈలోపు ఎన్నికలు రావడంతో లబ్ధిదారులకు స్వాధీనం చేయలేకపోయారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అప్పగించకుండా తాత్సారం చేసింది. సామర్లకోటలో జగ్గమ్మగారిపేట లేఅవుట్ లో 272 ఫ్లాట్‌లు, ఉప్పువారి సత్రం వద్ద 361 ఫ్లాట్‌లు నిర్మించారు. వీటిలో ఇప్పటివరకూ కేవలం 33 ఫ్లాట్‌లను మాత్రమే లబ్ధిదారులకు స్వాధీనపరిచారు. పెద్దాపురం పట్టణ శివారు వాలు తిమ్మాపురం వెళ్లే రహదారిలో మొదటి విడతలో 1728, రెండో విడతలో 1585 ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. మొదటి విడతలో నిర్మించిన ఇళ్లలో 1460 మందికి మాత్రమే పంపిణీ చేశారు. మిగిలినవాటిని ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి. ఆయా గృహసముదాయాల్లో మౌలిక వసతులను పూర్తిగా విస్మరించారు. పైగా నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారు.



రామచంద్రపురంలో తుప్పల్లో వ్యాయామ పరికరాలు

రామచంద్రపురాన చెదులు



రామచంద్రపురం (ద్రాక్షారామ), మే 7: పేదలకు తక్కువ ఖర్చుతో గృహాలు అందించాలన్న ఉన్నతాశయానికి చెదలుపట్టింది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో గృహ నిర్మాణాలు పూర్తయినప్పటికీ తదుపరి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించకపోవడంతో ఇప్పటికీ పలు ఫ్లాట్లు లబ్ధిదారులకు అందలేదు. రామచంద్రపురంలో తొలివిడత నిర్మించిన 1098 ఫ్లాట్లలో చాలా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తలుపులు, గుమ్మాలు పూర్తిగా చెదలుపట్టి ఊడిపడిపోయాయి. బ్యాంకు రుణాలకు డాక్యుమెంటేషన్ పూర్తికాకపోవడం, వివిధ కారణాలతో ఫ్లాట్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయలేదు. దీంతో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న గృహాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. అయినా పట్టించుకునేవారే లేరు.

నిడదవోలులో ఐదేళ్లుగా ఇంతే!

నిడదవోలు, మే 7: గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలందరికీ గృహాలు అందించాలనే లక్ష్యంతో నిడదవోలు పట్టణం తీరుగూడెం సమీపంలో 2017-18 సంవత్సరంలో 1152 మందికి టిడ్కో గృహాలు నిర్మించారు. నిర్మాణాలు పూర్తి కావొస్తున్న దశలో లబ్ధిదారులకు ఇళ్ళ కేటాయింపులు చేశారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే టిడ్కో గృహాల నిర్మాణాల పనులు నిలిచిపోయాయి. నేటికీ లబ్ధిదారులకు అందించకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. టిడ్కో గృహాల కోసం పేదలైన లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ఈ ఐదేళ్లలో ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

4153 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పడ్డాయ్..

రాజమహేంద్రవరం,మే 7(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 4153 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. జిల్లాలో మొత్తం పీవోలు,ఏపీవోలు 3527 మంది ఉండగా,ఓపీలు 4865 మంది ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 1091 మంది ఉన్నారు. మైక్రో అబ్జర్వర్లు 342 మంది, అత్యవసర సేవల ఉద్యోగులు 342 మంది, పోలీసులు 1821 మంది ఉన్నారు. మిగతా వారంతా ఓటు వినియోగించుకోవాల్సి ఉంది. 85 ప్లస్, పీడబ్ల్యూడీ ఓటర్లు 1306 మంది ఉండగా 1268 మంది ఓటేశారు.బుధవారం హోం ఓటింగ్ జరగనుంది.

వరదలా వానొచ్చే..



వరుణదేవుడు ఒక్కసారిగా ఉరుములా వచ్చి పడ్డాడు.. అప్పటి వరకూ ఎండ.. బయటకు వెళ్లాలంటేనే భయం భయంగా ఉంది.. ఎందుకంటే భానుడు అంతలా మండిపడుతున్నాడు.. ఉక్కబోతతో జనం అల్లాడిపోతున్నారు.. అంతే ఎక్కడి నుంచో వచ్చిందో ఎలా వచ్చిందో ఒక్కసారిగా ఆకాశం నల్లగా మారిపోయింది.. వానపడుతుందని ఊహించలేదు.. కాసేపటికి చిన్నచిన్నగా చినుకులు ఆరంభమయ్యాయి.. అలా అలా పెరుగుతూ వరుణదేవుడు విజృంభించాడు.. నిండు వేసవిలో.. మండుతున్న ఆకాశం నుంచి చల్లని చినుకులతో విరుచుకుపడ్డాడు. మంగళవారం మిట్ట మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకూ చినుకులు పడుతూనే ఉన్నాయి.. గంట సేపు మాత్రం వాన విశ్వరూపం చూపింది.. ఎంతలా అంటే రాజమహేంద్రవరం కృష్ణా నగర్‌లో వాన నీరు ధాటికి ఒక కారు కొట్టుకుపోయింది.. వాన నీటిలో కాస్త దూరం వెళ్లి ఆగింది. తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం, కొవ్వూరు, గోపాలపురం, నల్లజర్ల , ఉండ్రాజవరం, పెరవలి, తాళ్లపూడి మండలాల్లో పెద్ద ఎత్తున వాన కురిసింది. తాళ్లపూడి మండలం బల్లిపాడులో పిడుగు పడి ఒక వృద్ధుడు మృతిచెందాడు. ఎండతో అల్లాడిపోతున్న జనానికి కాస్త ఉపశమనంగా అనిపించినా.. రైతులు మాత్రం పంటను కాపాడుకోవడానికి ఉరుకులు పరుగులు పెట్టారు.. - వివరాలు 6లో

కుడి ఎడమైతే..



గెడ్డం మహాలక్ష్మి



నయినాల గణేశ్వరరావు

అమలాపురం రూరల్, మే 7: కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్..అన్నాడో సినీ కవి. అది అక్షర సత్యం చేసిన నాయకులున్నారు. 1962లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెం గ్రామానికి చెందిన గెడ్డం మహాలక్ష్మి రాజోలు ఎస్సీ రిజర్వుడు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి 30,460 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పక్కనే ఉన్న నగరం నియోజకవర్గం నుంచి మామిడికుదురు గ్రామానికి చెందిన నయినాల గణేశ్వరరావు అదే పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 1967లో జరిగిన సార్వత్రిక ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. దాంతో రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం జనరల్‌గాను, నగరం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంగాను మారిపోయాయి. దాంతో అప్పటి కాంగ్రెస్ అధిష్ఠానం ఈయన్ని అటు ఆయన్ను ఇటు పంపించి పోటీ చేయించారు. నగరం నుంచి గెడ్డం మహాలక్ష్మి, రాజోలు నుంచి నయినాల గణేశ్వరరావులు ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. అందుకేనేమో కుడి ఎడమైతే పొరపాటు లేదనేది.

నిఘా నేత్రం

● ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల వాహనాలకు సీసీ కెమెరాలు



కెమెరాతో కారు



పిఠాపురం/పెద్దాపురం, మే 7: నిఘాపై నిఘా నేత్రం. ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ప్రలోభాలు, నియమావళి ఉల్లంఘనలు సహ అన్నిరకాల అంశాలను పరిశీలించే ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల పనితీరులో పారదర్శకత తీసుకువచ్చేందుకు వారి వినియోగించే వాహనాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిని బట్టి ప్రతి నియోజకవర్గంలో గెజిటెడ్ అధికారుల నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు. ప్రతి ఎనిమిది గంటలకు ఒక స్క్వాడ్ విధులు నిర్వర్తించేలా నియోజకవర్గానికి తొమ్మిది నుంచి 15 స్క్వాడ్‌ల వరకూ ఏర్పాటు చేశారు. వీరికి అదనంగా జాతీయ రహదారి, రాష్ట్ర రహదారులపై ముఖ్య ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ ఎస్ఎస్ టీమ్‌లు ఏర్పాటు చేశారు. వీరందరికి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాహన సౌకర్యం కల్పించారు. ప్రతి స్క్వాడ్‌లో గెజిటెడ్ అధికారితో పాటు ఒక కానిస్టేబుల్, ఒక వీడియోగ్రాఫర్ ఉంటారు. వారు నిరంతరం వాహన తనిఖీలతో పాటు ఎన్నికల నియమావళి అమలు జరుగుతున్న తీరు, ఎన్నికల ప్రచార వాహనాల అనుమతులు, అభ్యర్థులు, పార్టీల తరపున ప్రచారాలు, సమావేశాలు, ర్యాలీలు, రోడ్‌షోలకు అనుమతులు ఉన్నాయా, ఉంటే వాటిని పాటిస్తున్నారా, నగదు, బంగారం, ఇతర వస్తువుల తరలింపులు తదితర అంశాలను పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వాటిపై చర్యలు తీసుకునే అధికారం ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ఉంది. వీరు విధులు నిర్వర్తించే సమయంలో తప్పనిసరిగా వీడియోగ్రఫీ తీయాల్సి ఉంటుంది. అయితే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఫ్లయింగ్‌స్క్వాడ్‌ల పనితీరుపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తద్వారా వీరు జరిపే తనిఖీలకు సంబంధించిన అన్ని అంశాలను ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించడానికి వీలు ఏర్పడింది. ఏమైనా ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినప్పుడు సీసీ ఫుటేజీల ఆధారంగా పరిశీలన జరపాలని ఎన్నికల కమిషన్ నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. అదే విధంగా చెక్‌పోస్టుల వద్ద రహదారులకు అనుగుణంగా రెండు, మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అన్నిరకాల వాహన తనిఖీలు ఈ కెమెరాల్లో రికార్డవుతాయి. తద్వారా తనిఖీల్లో పారదర్శకత ఉంటుందని అధికారులు తెలిపారు.

పింఛన్ డబ్బులు అందించి ఆశీర్వదించి



పింఛన్ డబ్బు అందిస్తున్న దృశ్యం

పి.గన్నవరం, మే 7: ఎమ్మెల్యేగా గెలిచి కూటమి ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వామ్యం కావడంతో పాటు తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ ఈనెల వృద్ధాప్య పింఛన్ రూ.3 వేలను కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకు దైవాల సత్యవతి అనే వృద్ధురాలు విరాళంగా అందించింది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కె.ముంజవరంలో మంగళవారం ఈ సంఘటన చోటు చేసుకుంది..

పవన్‌కు మద్దతుగా జబర్దస్త్ బృందం ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న రైజింగ్ రాజు

ఉప్పాడ (కొత్తపల్లి), మే 7: కూటమి పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా జబర్దస్త్ బృందం, సీరియల్ నటులు ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం జరిగింది. జబర్దస్త్ హాస్య నటుడు రైజింగ్ రాజు పవన్‌కల్యాణ్ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుకు ఓట్లేసి ఘనవిజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని ఎన్‌డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.

వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఉపాధి కూలీలు



చినజగ్గంపేటలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఉపాధి కూలీలు

గొల్లప్రోలు రూరల్, మే 7: కూలీలకు మస్తరు వేసేది ఉపాధి సిబ్బంది. వారు పాల్గొనేది మాత్రం వైసీపీ ఎన్నికల ప్రచారంలో. బహిరంగంగానే కూలీలందరిని ప్రచారానికి వెళ్లమని చెప్పడమే గాక దగ్గరుండి పంపించడంపై టీడీపీ, జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొల్లప్రోలు మండలం చినజగ్గంపేట గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతావిశ్వనాథ్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఓపెన్‌టాప్ జీపుపై ఆమె ప్రచారం సాగిస్తుండగా నాయకులు, కార్యకర్తలు అనుసరించారు. ఈలోగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లోకి వచ్చిన ఉపాధి కూలీలకు అక్కడ సిబ్బంది మస్తరు వేశారు. వైసీపీ నేతల ఒత్తిడితో వారిని దగ్గరుండి ప్రచారానికి పంపడం విమర్శలకు తావిచ్చింది. బహిరంగంగానే వీరు ప్రచారానికి వెళుతుండటాన్ని గమనించిన టీడీపీ, జనసేన నేతలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడంతో గందరగోళం



కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నివాస్

కలెక్టరేట్(కాకినాడ), మే 7: కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద గందరగోళం నెలకొంది. దరఖాస్తు చేసినప్పటికీ తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఎందుకు చేర్చలేదని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉద్యోగులు ఎన్నికల అధికారులను నిలదీశారు. కాకినాడ జిల్లా ఎన్నికల విధుల్లో ఉన్న కోనసీమ జిల్లా ఉద్యోగులకు మంగళవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో వారు కాకినాడ పీఆర్ కళాశాల కేంద్రానికి విచ్చేశారు. తీరా అక్కడికి వచ్చే సరికి కొంతమంది పేర్లు జాబితాలో కన్పించకపోవడంతో గందరగళం నెలకొంది. ఫారం-12 దరఖాస్తు చేసినా ఎందుకు జాబితాలో పేర్లను ఎందుకు చేర్చలేదని ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. దీంతో పోలింగ్ కేంద్రం వద్ద కొంత వాగ్వాదం నెలకొంది. గతంలో జరిగిన ఎన్నికల్లో ఇలాంటి దుస్థితి రాలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై ఉన్న కక్ష నేపథ్యంలో ఓట్లు చేర్చకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ జె.నివాస్ హుటాహుటిన పీఆర్ కళాశాలకు వచ్చారు. ఉద్యోగులతో చర్చించారు. ఎవరికైతే ఓటు లేదో వారికి బుధవారం ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

పవన్ రోడ్‌షో అనుమతులపై మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు

● దరఖాస్తులతో పడిగాపులు ● 10న కార్యక్రమంపై వీడని సస్పెన్స్

పిఠాపురం, మే 7: పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈ నెల 10వ తేదీన నియోజకవర్గంలో నిర్వహించే రోడ్‌షో, సభలకు అనుమతుల విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అదే రోజు సీఎం జగన్ పిఠాపురంలో పర్యటించనున్నారన్న సమాచారంతో ఈ విధంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో ఈనెల 10వ తేదీన పవన్ రోడ్‌షోకు సంబంధించి ముందుగానే కార్యక్రమం ఖరారయింది. రోడ్‌షో రూట్‌మ్యాప్, రోడ్ కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన రూట్ మ్యాప్‌లతో టీడీపీ, జనసేన నాయకులు మంగళవారం ఉదయం 9.30 గంటలు-10 గంటల మధ్యలో ఆర్వో కార్యాలయానికి వెళ్లారు. అక్కడ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రయత్నించగా సర్వర్ పనిచేయడం లేదంటూ సాయంత్రం వరకూ వెయిట్ చేయించారు. చివరకు సాయంత్రం 6.30 గంటల సమయంలో సర్వర్ పనిచేయడంతో పాటు ఓటీపీ నెంబర్ ఇచ్చారని ఆ పార్టీల నేతలు చెబుతున్నారు. అయితే ఈ విషయంలో టీడీపీ, జనసేన నేతల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే రోజు సీఎం జగన్ పిఠాపురంలో సభ నిర్వహిస్తారని విస్తృతంగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో పవన్ పర్యటనకు అనుమతి ఇవ్వకుండా చేసేందుకు ఇలా చేశారా అనే అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సాయంత్రం 5గంటలకు పిఠాపురం ఆర్వో, జేసీ రామసుందరరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిపై ముందుగా ఎవరి లెటర్ వస్తే వారి దరఖాస్తునే పరిగణలోకి తీసుకుని అనుమతి ఇవ్వనున్నట్లు జేసీ తెలిపినట్లు వర్మ చెప్పారు. తమకు అనుమతులు వస్తాయని భావిస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ పవన్ పర్యటనకు అనుమతి విషయంలో అధికారులు ఎలా వ్యవహరిస్తారో అన్న సందేహం టీడీపీ, జనసేన నేతలను వెన్నాడుతున్నది.



మండపేట కపిలేశ్వరపురం రోడ్డులో నేలటూరు వద్ద ధాన్యపు రాశుల మధ్య నీటిని తోడుతున్న రైతు

తడిసి ముద్దయ్యింది..

మండపేట, మే 7: మండపేట పరిసర ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల మండపేట పట్టణం, మండలంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. మండపేట గొల్లపుంత కాలనీలో, కేపీ రోడ్డులో, స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. రైతులు ఆరబోసుకున్న ధాన్యం వర్షానికి తడిసిముద్దయింది. రాశులపై కప్పిన బరకాలు గాలులకు ఎగిరిపోయాయి. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తడిసి ముద్దయిన ధాన్యం కళ్లాల్లో కనిపించింది.

నేలకొరిగిన అరటి



ఆత్రేయపురం మండలం కట్టుంగలో నేలకొరిగిన అరటి పంట

ఆత్రేయపురం, మే 7: వాయుగుండం ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులు వీయడంతో అమలాపురం-బొబ్బర్లంక రహదారిపై భారీ వృక్షాలు నేలకొరిగి రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. ప్రయాణికులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తడిసిముద్దయి ట్రాఫిక్‌ను నియంత్రించుకున్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యం రాశులను రైతులు ఒబ్బిడి చేసుకుని బరకాలు కప్పుకున్నారు. కట్టుంగ, అంకంపాలెం, ర్యాలి, ఉచ్చిలి తదితర ప్రాంతాల్లో చేతికి వచ్చిన అరటి పంట నేలకొరిగింది. తాడిపూడి, కట్టుంగతో పాటు వివిధ గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు నేలకొరిగాయి.

అకాల వర్షం

అకాల వర్షం రైతులను ముప్పుతిప్పలు పెట్టింది. టార్పాలిన్లతో పొలాల్లోకి పరుగులు పెట్టించింది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో భారీ వర్షం కురవడంతో పొలాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. రైతులు పరుగు పరుగు వెళ్లి వాటిపై టార్పాలిన్లు కప్పుకునే పనిలో పడ్డారు.. కొన్ని చోట్ల చెట్లు నేలకూలాయి..ట్రాఫిక్ స్తంభించింది.



అంబాజీపేట మండలం కె.పెదపూడిలో ధాన్యానికి బరకాలు కప్పుతున్న రైతులు

ధాన్యం రక్షించుకునే పనిలో..

అంబాజీపేట, మే 7: అకాల వర్షంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన పంటను ఒబ్బిడి చేసుకుంటున్నారు. ఒక్కసారిగా వర్షం రావడంతో కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని బరకాలతో కప్పుకోవడంతో పాటు ఆరబోసినన ధాన్యాన్ని మిల్లర్లకు పంపించే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలో 45శాతం వరి కోతలు పూర్తికాగా రైతులు ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్నారు.



ఈతకోట-గంటి రోడ్డులో ఈదురు గాలులకు బోల్తాకొట్టిన ధాన్యం లోడు ట్రాక్టర్



ధాన్యం రాశులపై బరకాలు

ఈదురుగాలుల విధ్వంసం

రావులపాలెం, మే 7: రావులపాలెం మండలంలో కురిసిన అకాల వర్షంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం రాశుల చుట్టూ వర్షం నీరు చేరింది. ఈదురుగాలులకు కొబ్బరి చెట్లు, తాడి చెట్లు, భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఈతకోట, గంటి, రాజవరం, పొదలాడ రోడ్డులో భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈదురుగాలులుకు ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడింది. రావులపాలెం మార్కెట్ రోడ్డు పూర్తిగా జలమయమైంది. ఆర్టీసీ కాంప్లెక్స్, తహసీల్దారు కార్యాలయం రోడ్డు, పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి.



కె.గంగవరం: పామర్రు ఉన్నత పాఠశాల ఆటస్థలంలో వాననీటిలో ధాన్యం రాశులు

రైతుల ఇబ్బందులు

కె.గంగవరం, మే 7: కె.గంగవరం మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి వరి రైతులు ఇబ్బందులు పడ్డారు. రబీ పంట మాసూళ్లు ముమ్మరంగా జరుగుతుండటంతో యంత్రాలతో కోసిన పంటను రైతులు రోడ్లపై, దిమ్మలపై ఎండబోసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఒబ్బిడి చేయలేకపోయారు. వాన నీటిలో పంట తడిసిపోయింది. పామర్రు ఉన్నత పాఠశాల ఆట స్థలంలో ధాన్యం ఆరబెట్టి తర్వాత రాశులుగా ఏర్పాటు చేశారు. వర్షం కురవడంతో రాశులు ముంపు బారిన పడ్డాయి. భారీ వర్షంతో వరి పొలాల్లో నీరు నిలిచిపోయింది. ఇంకా కోతలు పూర్తికాని పొలాల్లో మరో వారం రోజులు కోతలు కోసే వీల్లేదు. వర్షానికి తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



అవిడిలో తడిసిన ధాన్యం

ముద్దయ్యాయి..



ధాన్యం రాశులను కాపాడుకునే పనిలో రైతులు

సామర్లకోట, మే 7: సామర్లకోట పట్టణంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. ధాన్యంలో తేమశాతం పోయేందుకు ఎండలో ఆరబెట్టిన ధాన్యం రాశులు అకాల వర్షానికి తడిసి ముద్దయ్యాయి. అన్నదాతలు కుదేలయ్యారు. సామర్లకోట మండలంలో ధాళ్వా వరిపంట కోతలు సుమారు 90 శాతం పూర్తికాగా ధాన్యాన్ని ప్రభుత్వం సక్రమంగా కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆరుబయట మైదానాలలో ఆరబెడుతూనే ఉన్నారు. అదే క్రమంలో మంగళవారం సామర్లకోట చెరకు యార్డు కళ్లాలలోనూ, మాండవ్య నారాయణ స్వామి ఆలయం ఎదురుగా మైదానంలోనూ, భీమేశ్వరాలయం రోడ్డుకు ఇరువైపులా, ఏడీబీ రోడ్డు జ్యూయల్ మెడిసిన్ మైదాన ప్రాంతాల వద్ద ధాన్యాన్ని రైతులు ఆరబోసారు. అయితే వాతావరణం ఒక్కసారిగా మారిపోయి అకాల వర్షం కురుస్తుందని ఊహించలేని రైతులు కళ్లాలలో తడిసిన ధాన్యాన్ని చూసి తీవ్ర ఆవేదన చెందారు.

అన్నదాతల ఆందోళన



అవిడిలో కల్లాల్లోనే ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

కొత్తపేట, ఏప్రిల్ 7: మండలంలో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షానికి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. పలుచోట్ల చెట్లు విరిగి విద్యుత్ తీగలు తెగిపోయాయి. కొబ్బరిచెట్లు పడడంతో పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. వాణిజ్య పంటలైన అరటి, మొక్కజొన్న, బొప్పాయి నేలకొరగగా మామిడితోటలు ధ్వంసమయ్యాయి.

రాజమహేంద్రవరంలో భారీ వర్షం

రాజమహేంద్రవరంలో వర్షం





రాజానగరంలో..

రాజమహేంద్రవరం సిటీ, మే 7 : రాజమహేంద్రవరాన్ని భారీ వర్షం నీట ముంచేసింది. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు రాజమహేంద్రవరంలో వర్షం ప్రారంభమై సుమారు 2గంటల పాటు కురిసింది. దీంతో నగరంలో డ్రైనేజీలు పొంగిపొర్లాయి. నగరంలో రోడ్లన్నీ నీట మునిగాయి. రెండు గంటల పాటు కురిసిన వర్షానికి కృష్ణానగరంలో కారు నీటిలో తేలి కొంతదూరం కొట్టుకుపోయింది. బైక్‌లు, స్కూటీలు నీట మునిగాయి. చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సుమారు 3 గంటల పాటు జనజీవనం స్తంభించింది. సుమారు 6 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

ప్రభుత్వ ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అమలాపురం టౌన్, మే 7: కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ ఎం.వే ణుగోపాలవర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి జూన్ 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్ ఏర్పాటు చే శామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులంతా సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ ల్లో ఏర్పాటుచేసిన వెరిఫికేషన్ కేంద్రాల వద్ద అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ న మోదు పత్రాలతో హాజరై జూన్ 10న వెరిఫికేషన్ చేయించుకుని అప్రూవల్ పొందా లన్నారు. అలా చేయించుకోనివారు కౌన్సెలింగ్‌కు అనర్హులవుతారన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు సందేహాలుంటే మొబైల్: 9494688516, ల్యాండ్ ఫోన్: 0884-2348182 సంప్రదించాలన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఈ నెల 10 నుంచి జూన్ 10వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు సమయంగా నిర్ధారించారు.

రైతుల భూమి తాకట్టులో ఉన్నట్టే..

పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

ఉప్పలగుప్తం, మే 7: జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతుల భూమి తాకట్టులో ఉన్నట్టేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వ్యాఖ్యానించారు. రైతులు అప్రమత్తమై ఎన్నికల్లో వైసీపీని ఓడించడం ద్వారా తమ ఆస్తులకు రక్షణ కల్పించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలో అరిగెల నరసింహారావు స్వగృహం వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో చినరాజప్ప మాట్లాడారు. అసలు చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వం చేసిన మార్పులతో చట్టానికి అర్థం లేకుండా పోయిందన్నారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకోవడం వెనుక మర్మమేమిటో రైతులు గమనిం చాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలు కాకుండా చూస్తామన్నారు. అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ రైతుల ప్రాథమిక హక్కును హరించేలా చట్టాన్ని తమ స్వప్రయోజనాల కోసం జగన్ ప్రభుత్వం రూపొందించిన తీరు దారు ణమన్నారు. జనసేన నాయకుడు ఇసుకట్ల రఘుబాబు మాట్లాడుతూ రైతులంతా ఈ చట్టాన్ని వ్యతిరేకించకపోతే భూయాజమాన్య హక్కును కోల్పోవడం ఖాయమ న్నారు. సమావేశంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ, బీసీ నాయ కుడు లంకే భీమరాజు, ఎస్సీ నాయకులు పెయ్యల దుర్గారావు, బూసి బుజ్జిదొర, జన సేన నాయకులు అయితాబత్తుల ఉమా, చిక్కం సూర్యమోహన్, మంచెం బాలకృష్ణ, గనిశెట్టి కిశోర్ పాల్గొన్నారు.



అన్నవరం ఘాట్‌రోడ్‌పై మరమ్మతులు

అన్నవరం, మే 7: సత్యదేవుడి సన్నిధికి వెళ్లే ఎగువ ఘాట్‌రోడ్‌పై మంగళవారం నుంచి గురువారం వరకు వాహనాలకు అనుమతిని తాత్కాలికంగా నిలుపుదల చేయనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. 2002లో నిర్మించిన ఈ ఘాట్‌రోడ్డు మరమ్మతులకు గురై రోడ్డుపై గుంతలు పడడంతో సుమారు రూ.40 లక్షలతో పూర్తి స్థాయిలో ఒక లేయర్ తారురోడ్డుగా పనులు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడిం చారు. గురువారం నుంచి వాహనాలు యథావిధిగా కొండపైకి చేరుకోవచ్చునని అంతవరకు ఇబ్బందులు తలెత్తకుండా దిగువ ఘాట్‌రోడ్డు నుంచి వాహనాలు రాకపో కలకు అనుమతించారు.

అన్నవరంలో ప్రేమజంట ఆత్మహత్యాయత్నం

అన్నవరం, మే 7: విశాఖపట్నానికి చెందిన ప్రేమజంట మంగళవారం గ్రామశి వారున ఉన్న ప్రైవేటు లాడ్జిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. విశాఖపట్నంలో వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎస్.హర్షవర్ధన్ (25), ఆన్‌లైన్ ప్రోడక్ట్స్ విక్రయిస్తున్న యువతి (24)గత కొంతకా లంగా ప్రేమించుకుంటున్నారు. అయితే హర్షవర్ధన్‌కు ఇదివరకే వివాహం కావ డంతో పెద్దలు అంగీకరించరనే కారణంతో సోమవారం రాత్రి లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. బుధవారం ఉదయం పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నా నికి పాల్పడడంతో లాడ్జి సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. చికిత్స పొందుతూ వారు కోలుకుంటున్నట్లు అన్నవరం పోలీసులు తెలిపారు.

లోవలో ఘనంగా జాతర

తుని రూరల్, మే7: ప్రసిద్ధి పుణ్య క్షేత్రం లోవ దేవస్థానంలో అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. లోవకొత్తూరు గ్రామంలో అమ్మవారి అనుబంధ దేవాలయం ప్రాంగణంలో జాతర మహోత్సవాన్ని పురస్కరించు కుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి తర లించారు. ఈ వేడుకను పురస్కరించు కుని దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృ తిక కార్యక్రమాలు, విద్యుత్ దీపాలంకరణలు ఆకట్టుకు న్నాయి. జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు తీసుకుని భక్తులకు తీర్థ ప్రసా దాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో విశ్వనాథరాజు ఒక ప్రకటనలో తెలిపారు.





సాంస్కృతిక కార్యక్రమాలు

జగన్ సభ వద్ద విషాదం

సమీపంలోని స్లాబ్ కూలి వ్యక్తి మృతి..ఒకరికి గాయాలు

సీతానగరం, మే 7: జగన్ ప్రచార సభ సీతానగరం మండలం, సింగ వరం గ్రామంలో విషాదఛాయలు నింపింది. జగన్ సభకు సమీపంలోని జంబూపట్నం జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వేసిన స్లాబ్ కూలి సింగవరం గ్రామానికి చెందిన మోర్తా శ్యాంకుమార్(22) మృతిచెం దగా అదే గ్రామానికి చెందిన ముంగ నూరి పృథ్వీరాజ్ తీవ్ర గాయలపాలై అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం కోరు కొండ గ్రామంలో జగన్ సిద్ధం సభ జరిగింది. ఈ సభకు సీతాన గరం మండలం సింగవరం గ్రామం నుంచి పలువురు వెళ్లారు. సభా ప్రాంగణం సమీపంలోని జంబూపట్నం జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉండగా స్లాబ్ కూలిపోవడంతో సింగవరం గ్రామానికి చెందిన మోర్త శ్యాం కుమార్ మృతిచెందగా పృథ్వీరాజ్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మోర్తా శ్యాంకు మార్ రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా పృథ్వీరాజ్ కాకినాడలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శ్యాంకుమార్ మృతి చెందడంతో సీతానగరం మండలం సింగవరం గ్రామంలో విషా దఛాయలు అలుముకున్నాయి



ప్రమాదం జరిగిన ప్రాంతంలో కూలిన స్లాబ్



108 రకాల స్వీట్లతో సారె

పిఠాపురం, మే 7: పిఠాపురం పట్టణంలో కొలువై ఉన్న గొల్లమారెమ్మతల్లికి మహిళలు సారె సమర్పించారు. మిర పకాయల వీధికి చెందిన మహిళలు 108 రకాల స్వీట్లు, పండ్లు, పసుపు, కుంకుమ, వివిధ రకాల పిండివంటలను తీసుకుని ప్రదర్శనగా ఆలయానికి తీసుకువచ్చారు.

మర్రిపాక గ్రామంలో స్టిక్కర్ వివాదం

జగ్గంపేట, మే 7: కాకినాడ జిల్లా మర్రిపాక గ్రామంలో మంగళవారం రాత్రి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సీఎం జగన్ స్టిక్కర్‌ను అతికించడంతో వివాదం రేగింది. వైసీపీ నేతలు స్టిక్కర్ అతికించడంతో టీడీపీ నేతలు జెండాలు కట్టారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కొన్ని ఇళ్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించడంతో గ్రామంలో వాతావరణం వేడెక్కింది. విషయం తెలుసుకున్న ఎన్నికల సిబ్బంది వాటిని తొలగించారు. దీంతో అధికారులతో వైసీపీ నేతలు వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. స్టిక్కర్లు అతికించడాన్ని ఒప్పుకునేదిలేదని టీడీపీ నేతలు నినదించారు. ఆర్వో వెంటనే మర్రిపాక చేరుకున్నారు. స్టిక్కర్లు అతికించడానికి ఉన్న అనుమతి లేఖలను చూపించాలని అడిగారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో అతికిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని సీఐ లక్ష్మణరావు తెలిపారు.

గూడ్స్ రైలు పట్టాలు తప్పడంపై విచారణ

రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించిన డీఆర్ఎం పాటిల్

రాజమహేంద్రవరం, మే 7(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి రైల్వేస్టేషన్లో డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. రెండో ప్లాట్‌ఫాం ట్రాక్‌పై గూడ్స్ రైలు ప్రయాణిస్తూ సోమవారం పట్టాలు తప్పిన విషయం విదితమే. ఈ ప్రదేశాన్ని డీఆర్ఎంతో సహా ఉన్నతస్థాయి బృందం పరిశీలించింది. ట్రాక్‌ను డీఆర్ఎం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాక్ కింద స్లీపర్లు (సిమెంటు దిమ్మెలు) మార్పు చేస్తున్న పనుల తీరును పరిశీలించారు. అనంతరం స్థానిక అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. రైల్వే సేఫ్టీ విషయంలో అన్ని విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రమాద పరిస్థితిని ఎవరు గమనించినా వెంటనే అధికారులకు తెలియజేసి నివారణా చర్యలు చేపట్టడం బాధ్యతగా భావించాలన్నారు. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంపై ఉన్నతస్థాయి నివేదిక అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీనియర్ డీఈఎన్ వరుణ్‌బాబు, సీనియర్ డీవోఎం నరేంద్రవర్మ, డీఈఎన్ రవికుమార్, ఏడీఈఎన్ గణేషన్, ఎస్ఎంఆర్ రంగనాథ్, సీటీఐ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతు పనులను పరిశీలిస్తున్న పాటిల్

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

తాళ్లపూడి, మే 7: మండలంలోని బల్లిపాడు గ్రామంలో పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం బల్లిపాడుకు చెందిన కవల నాగేశ్వరరావు(55) మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగవారం బల్లిపాడులంకలో మేకలను మేపుతుండగా నాగేశ్వరరావు సమీపంలో పిడుగు పడింది. దగ్గరలో ఉన్నవారు చూసి కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారని గ్రామస్థులు తెలిపారు.

ఏపీఈఏపీ సెట్‌కు 3,61,401 దరఖాస్తులు

హాల్‌టికెట్లు విడుదల

16 నుంచి 23 వరకూ పరీక్షలు

కన్వీనర్ ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి

జేఎన్టీయూకే, మే 7: రాష్ట్రవ్యాప్తంగా కాకినాడ జేఎన్టీయూకే ఆధ్వర్యంలో ఈనెల 16నుంచి 23వ తేదీ వరకూ నిర్వహించనున్న ఏపీఈఏపీ సెట్‌కు ఇప్పటివరకూ మొత్తం 3,61,401 దరఖాస్తులు వచ్చినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి తెలిపారు. ఇంజనీరిం గ్‌కు 2,72,881 మంది, అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షకు 87,309 మంది, రెండింటికీ 1211 మంది దరఖాస్తు చేశారన్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను విడుదల చేశామని విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్‌టికెట్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్‌ను ఎంటర్ చేసి హాల్‌టికెట్లను పొందవచ్చని తెలిపారు. రూ.5,000 ఆలస్య రుసుముతో ఈనెల 10వరకూ, రూ.10,000తో 12 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు 16 నుంచి 17 వరకూ, ఇంజనీరింగ్ పరీక్షలు 18 నుంచి 23 వరకూ ఆన్‌లైన్‌లో నిర్వహించను న్నామని హాల్‌టికెట్లను https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే 0884-2342499, 2359599 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా ఉండాలి

● కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరంకల్చరల్ మే 7: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ లో భాగంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా, జవాబుదారీ తనంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.మాధవీల త అన్నారు. మంగళవారం స్థానిక శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రలో మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ కేంద్రాలవద్ద మౌలిక సదుపాయాలు, పోలింగ్ రోజున పోలింగ్ నిర్వహణ వ్యవస్థ తదితర అంశాలపై సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, కమల్‌కాంత్ సరోజ్ స్వయంగా శిక్షణా కార్యక్రమా న్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా క లెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత మాట్లా డుతూ మైక్రో అబ్జర్వర్లు వారి బాధ్యతలను బాధ్యతాయు తంగా, జవాబు దారీతనం గా ఉండాలని, విధి నిర్వహణ లో ఎటువంటి అలసత్వానికీ తావులేకుండా చూడాలని ఆమె అన్నారు. సూక్ష్మప రిశీలకులు ఎప్పటికప్పుడు సాధారణ పరిశీలకు లకు నేరుగా నివేదికలు నివేదించా లన్నారు. పోలింగ్ బూత్ స్థితి, తదితర అంశాలపై పోలింగ్ సమయంలో పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల ఏజెంట్లు, ఓటర్లు చేసిన ఫిర్యాదులు గమనించి ఫిర్యాదుల తీవ్రతా స్వభావాన్ని అర్థం చేసుకొని, తక్షణచర్యలను చేపట్టి బాధ్య తగా వ్యవహరించాలని ఆమె అన్నారు. ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజున పోలింగ్ సమయానికి ముందుగానే మాక్ పోలింగ్ ఉదయం 5 గంటల 30 నిమిషాలకు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. మాక్ పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ఏజంట్ల సమక్షంలో నిర్వహించాలని, వారు సమయానికి అందుబాటులో లేని యెడల ప్రిసైడింగ్ ఆఫీసర్ నిర్వహించవచ్చని ఆమె అన్నారు. మాక్ పోలింగ్‌లో మినిమం 50 ఓట్లు వేయాలని, అలా వేసిన స్లిప్పులను నల్లకవర్లతో సీల్‌వేసి ఉంచాలని ఆమె సూచించారు. మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లలో జరిగే ప్రతీ అంశాన్నీ నిశితంగా పరిశీలించి, ఏమైనా ఇబ్బంది ఉంటే, ప్రిసైడింగ్ ఆఫీసర్‌కు వెంటనే తెలియజేసి వాటిని సరిజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించకుండా జాగ్రత్త వహించాలన్నారు. 200 మీటర్ల పరిధిలో ఎటువంటి రాజకీయ శిబిరాలు లేకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, వారిపై ఎన్నికల కమిషన్ తీసుకొనే చర్యలకు వారు బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ ముందురోజు 12వ తేదీ ఉదయమే విధులకు హాజరై పోలింగ్ సామగ్రిని పోలింగ్ పంపిణీ కేంద్రాల నుంచి తీసుకొని వెళ్లాల్సి ఉంటుందని ఆమె అన్నారు. పోలింగ్ ముందు రోజే పోలింగ్ కేంద్రాలకు వెళ్లి అక్కడ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం సిబ్బంది అందరూ 4గంటల 30 నిమి షాలకు పోలింగ్ కేంద్రాలవద్ద సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి సందేహాలు ఉన్నా, నోడల్ అధికారిని సంప్ర దించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం ,కమల్‌కాంత్ సరోజ్ సమక్షంలో ఓటింగ్ విధానాన్ని ఈవీఎం ప్యాడ్ ద్వారా డెమోచేసి చూపించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డ ఈఆర్వో జి.నరసింహులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

● అల్లూరి జిల్లా కలెక్టరు విజయ సునీత

రంపచోడవరం, మే 7: ఈ నెల 13న నిర్వహించే సార్వత్రి క ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు అల్లూరి సీతారామరాజుజిల్లా కలెక్టరు ఎం.విజయసునీత తెలి పారు. మంగళవారం ఆమె రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు జరిగిన పోలింగ్ సరళిపై ఆరా తీశారు. ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పిస్తామన్నారు. సమస్యలు ఉత్పన్నమైతే తమ దృష్టికి తీసుకురావా లని సూచించారు. ఈవీఎంలు, వీవీ ప్యాడ్ల భద్రత, స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించా రు. కార్యక్రమంలో ఏవీ రమణ, చలపతిరావు, ఎ.కృష్ణజ్యోతి, సత్యనారాయణ, సత్య సు లోచన, డీటీలు బి.రాజు, స్వామి, బాలాజీ, ఎ.సత్యనారాయణ, వీరభద్రరావు, రవీంద్రబాబు, సరిత, విశ్వనాథ్, శ్రీధర్, శివ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టరు విజయ సునీత

100 శాతం ఓటింగ్ జరగాలి

● ఎన్నికల ప్రధానా కార్యదర్శి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా ఆర్వో

రాజమహేంద్రవరం సిటీ, మే 7: వెలగపూడి నుంచి రా ష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా మంగ ళవారం జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వ హించిన వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి డాక్టర్ కే.మాధవీ లత, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్‌భరత్, డీఆర్వో జి.నరసిం హులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏడు అసె ంబ్లీ నియోజకవర్గాలలో 100శాతం ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందురోజున, పోలిం గ్ రోజున అందజేసే నివేదికలను నిర్దీత సమయంలోగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పంపడంలో నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికా జిల్లాస్థాయిలో సిద్ధం చేసుకోవడం జరిగిందని మాధవీలత తెలిపారు. ఈవీఎం సమస్య ఉత్పన్నమైతే 15 నిమిషాల్లో వేరొక యూనిట్ ఏర్పాటుచేసేలా యంత్రా ంగం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. పత్రికల్లో వివిధ మాధ్య మా ల్లో చెల్లింపు వార్తలని గుర్తించి ఆయా పార్టీలకు నోటీ సులు జారీ చేయాలన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేసే వారిపైన తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్నికల సంఘం సూచించింది.

దేశ ఐక్యతను విస్మరించిన ప్రధాని మోదీ

ఏఐసీసీ సెక్రటరీ, ఐసీసీ చైర్మన్ కృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, మే 7: ప్రధాని నరేంద్ర మోది దేశ ఐక్యత, సమర్థతను పక్కన పెట్టి విదేశీ పర్యటనలకే పరిమితమయ్యారని ఏఐసీసీ సెక్రటరీ, ఐసీసీ చైర్మన్ ఆరతి కృష్ణ అన్నారు. రాజమహేంద్రవ రంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ తన పాలనలో విదేశీ పర్యటనలు, ఆయన సొంత లాభాలు చూసుకున్నాడ న్నారు. ఏపీకి అన్యాయం చేశారని, ఇప్పుడు మళ్లీ అధికారం కోసం వచ్చారని ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఎంపిగా గిడుగు రుద్రరాజును గెలిపించాలని కోరారు. రుద్రరాజు మాట్లా డుతూ మోదీ ఏ ముఖం పెట్టుకుని ఆంధ్రాకు వచ్చారని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు పూర్తికాలేదని, ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదని, విభజన హామీలు ఎందుకు నెర వేర్చలేదని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా నగరంలోని ముస్లింలను గిడుగు రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ కలిశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, బల హీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమ న్నారు. 9 గ్యారెంటీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలి పించాలని రుద్రరాజు కోరారు.



ముస్లింలతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

జగన్‌ను నమ్మి ఓట్లు వేస్తే మీ ఆస్తులపై ఆశలు వదలుకోవాల్సిందే..

● ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి

అనపర్తి, మే 7: జగన్‌మోహనరెడ్డిని నమ్మి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే ప్రజల ఆస్తులపై ఆశలు వదులు కోవడం ఖాయమని ఎన్డీయే అనపర్తి నియోజకవర్గ బీజే పీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవా రం బిక్కవోలు మండలం కాపవరంలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కమలం గుర్తుపై ఓట్లువేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారరథంపై ఆయన గ్రామం లో రోడ్‌షో నిర్వహిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి నల్లమిల్లికి విశేష ఆద రణ లభించింది. మహిళలు హారతులు పడుతూ స్వా గతం పలుకగా గజమాలలతో ఆయనకు స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జగన్ రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టారని తరువాత కోటా ప్రజల ఆస్తులపై టార్గెట్ పెట్టుకున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ఏ వర్గం ఆనందంగా లేదని వచ్చేది కూటమిపాలనని ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగించే సమయం తొందరలోనే రానుందని అన్నారు. వైసీపీ నాయకులు పన్నిన కుట్రతో కమలం గుర్తుపై పోటీచేస్తున్నానని అసెంబ్లీ అభ్యర్థిగా తనకు పార్లమెంట్ అభ్యర్థినిగా పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాపవరంలో బీజేపీలోకి వైసీపీ నాయకులు

బిక్కవోలు మండలం కాపవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పోసిన భుజంగరావు, కొట్టు రామ కృష్ణలు మంగళవారం ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి నల్లమిల్లి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనపర్తిలో నల్లమిల్లి సతీమణి ప్రచారం

మంగళవారం అనపర్తిలో ఎన్డీయే కూటమి బీజేపీ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇం టింటికీ వెళ్లి కమలం గుర్తుపై ఓట్లు వేసి నల్లమిల్లిని పురందేశ్వరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కొంకుదురులో నల్లమిల్లి కూతురు, కొడుకు ప్రచారం

బిక్కవోలు మండలం కొంకుదురులో ఎన్డీయే కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం కోరుతూ ఆ యన తనయుడు మనోజ్‌రెడ్డి, కుమార్తె డాక్టర్ సనాతని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు గ్రామం లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు.



కాపవరంలో రోడ్‌షో నిర్వహిస్తున్న కూటమి అభ్యర్థి రామకృష్ణారెడ్డి



కొంకుదురులో ప్రచారం నిర్వహిస్తున్ననల్లమిల్లి కుమార్తె డాక్టర్ సనాతని



కొంకుదురులో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మనోజ్‌రెడ్డి



అనపర్తిలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న నల్లమిల్లి సతీమణి మహాలక్ష్మి

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

13న వ్యాపార సంస్థలకు సెలవు

రాజమహేంద్రవరం అర్బన్, మే 7 :సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేం దుకు ఈనెల 13వ తేదీన పోలింగ్ రోజున అన్ని వ్యాపారసంస్థల కు సెలవు ప్రకటిస్తున్నట్టు రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి మద్దుల మురళీకృష్ణ తెలిపారు. భారత ఎన్నిక లశాఖ, సాధారణ పరిపాలనశాఖ ఆంధ్రప్రదేశ్ వారి షెడ్యూల్ మేరకు ఆ రోజున వేతనంతో సెలవు ప్రకటిస్తామని, వ్యాపార స్తులంతా తమ షాపులను మూసివేయాలని ఆయన కోరారు.

ఏజెన్సీ సమాచారం

ఘనంగా మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి

మోతుగూడెం, మే7: చింతూరు మండలం మోతుగూడెంలో మంగళవారం ఆంధ్రబ్యాంక్‌సెంటర్లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయ కులు చింతా రాంబాబు,భక్తులు విజయకుమార్, కింతాడ రమేష్, కేతపద్మ, టీ. సురేష్, ఈంజేటి శ్రీనివాస్, కేతు ప్రమోద్ పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

కూనవరం, మే7: మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురుగా లులు వీచడంతో రోడ్లపై చెట్లు నేలకొరిగాయి. దీంతో గ్రామస్తులు స్వయంగా రోడ్లపై ఉన్న చెట్లను తొలగించుకున్నారు. రాకపోకలు సైతం నిలిచిపోయాయి. సుమారు ఐదు గంటలు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

రహదారికి అడ్డంగా నేలకొరిగిన భారీ వృక్షం

మోతుగూడెం, మే7: చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో ఉన్న ఇంతలూరు వాగు సమీపంలో మధ్యాహ్నం ఒంటిగంటకు గాలి భీభత్సానికి భారీ వృక్షం నేలకొరిగింది. ఆర్‌అండ్‌బీ రహదారిపై భారీవృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఇంతలూరు వాగు నుంచి గర్భిణీని చింతూరు గవర్న మెంట్ హాస్పటల్‌కి ఏపీ జెన్కో సీఆర్ అంబులెన్స్‌లో తీసుకుని వెళ్ళారు. అక్కడ పరీక్షలు అనంతరం చింతలూరు వాగు సమీఎపంలో భారీ వృక్షం నేలకొర డంతో అంబులెన్స్ డ్రైవర్ ఇంతలూరు వాగు గ్రామస్తులకు సమాచారం ఇవ్వ డంతో అక్కడ నుంచి ఆటో తీసుకుని రావడంతో ఆమెను ఆటోలో తరలించారు. ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

వర్షంతో నేలరాలిన మామిడి, జీడిమామిడి

దేవీపట్నం: మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం అకాలంగా కురిసిన వర్షానికి మామిడి, జీడిమామిడి కాయలు నేలరాలాయి. అధిక పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కురిసి నేలరాలిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా 597 మంది ఓటు

రంపచోడవరం, మే7: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో మంగళవారం 597 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఇతర జిల్లాల నుంచి 95 మంది ఓటు హక్కును వినియో గించుకున్నారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు ఏవీ రమణ, కృష్ణజ్యోతి, నజీము ల్లా, నాగమణి, నాగరాజు, సత్యనారాయణ, సత్య సులోచన, ఎస్ఐ మోహన్‌రావు, డీటీలు పాల్గొన్నారు.

242 కుటుంబాలు టీడీపీలో చేరిక

చింతూరు మే7: చింతూరు మండలం, నిమ్మలగూడెం, వేగితోట, బండారు గూడెం గ్రామాలకు చెందిన 242 కుటుంబాలు మంగళవారం టీడీపీలో చేరాయి. రంపచోడవరం టీడీపీ అభ్యర్థిని మిరియాల దేవీ వారందరినీ పార్టీ జెండా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. వివిధ పార్టీలకు చెందిన ఈకుటుంబాలు టీడీపీ తీర్థంపుచ్చుకున్నాయి.

టీడీపీ హయాంలో పోలవరం నిర్వాసితులకు న్యాయం

ఎటపాక, మే 7 టీడీపీ హాయంలోనే భూములిచ్చిన రైతులకు మెరుగైన ప్యాకేజీతో న్యాయం జరిగిందని, మరలా టీడీపీ వస్తేనే పోలవరం ముంపు మండలాల నిర్వాసిత ప్రజలకు మెరుగైన ప్యాకేజీ, పునరావాసంతో మేలు జరుగుతుందని తెలుగు రాష్ట్ర ప్రదానకార్యదర్శి వల్లభనేని చందు అన్నారు. కుసుమనపల్లి, ఒడ్డుగుంపు, ఎన్టీఆర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రాష్ట్రంలో సుపరిపాలన రాబోతుంది..

● టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల

కడియం/రాజమహేంద్రవరంరూరల్, మే 7: చంద్రబాబునాయడు, పవన్ సారథ్యంలో కేంద్రప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలన రాబోతుందని టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. మాదవరాయుడుపాలెం గ్రామం చైతన్యనగర్‌లో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అన్నందేవుల చంటి సారథ్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కనకదుర్గా ఆలయంలో దుర్గాదేవిని దర్శించుకున్నా రు. అనంతరం చైతన్యనగర్‌లో ప్రతీ ఇంటికీ వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే ఉమ్మడి మేనిఫెస్టో ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కావాలంటే కూటమిని అధికారంలోకి తీసుకురావాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. యువత, మహిళా సాధికారిత అటకెక్కిందన్నారు. నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేశారన్నారు. జగన్ బటన్ నొక్కడం తప్ప ఎంతమంది ఖాతాల్లో సొమ్ములు జమచేశారని, ఎంత మం ది లబ్ధి దారులకు పథకాలు వర్తించాయని గోరంట్ల ప్రశ్నించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు టీడీపీ సైకిల్‌గుర్తుపైనా, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థినిగా పోటీచేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరికి బీజేపీ కమలం గుర్తుపైనా ఓటేసి విజయం చేకూర్చాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అన్నందేవుల చంటి, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, గట్టి సుబ్బారావు, ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను, కోఆప్షన్ మెంబర్ డాక్టర్ శ్రీను, అన్నందేవుల రాముడు, కొల్లిమళ్ళ వెంకటరమణ, అప్పల పాత్రుడు, డీవీవీ సత్యనారాయణ, కె.ఆదినారాయణ, బొల్లా ధనుంజయ(డీజే), షేక్ బషీర్, లింగ రాజు, ఈశ్వరరావు, తాండారి రమణ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన నాయకులతో గోరంట్ల



ఎంఆర్‌పాలెంలో చిన్నారిని ముద్దాడుతున్న గోరంట్ల, ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న గోరంట్ల


చైతన్యనగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న గోరంట్ల

ఘనంగా అల్లూరి వర్ధంతి

రాజానగరం, మే 7 : అల్లూరి సీతారా మరాజు 100వ వర్థంతిని మండల కేంద్ర మైన రాజానగరంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనిపల్లి సత్తిబాబు మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. గోర్స దుర్గ, గొన్నూరి అనం తలక్ష్మి, నక్కా సత్యవతి, ఎం.సీత, కృష్ణవేణి, జగదాంబ, శివ పార్వతి పాల్గొన్నారు.

జనసేనలోకి మాజీ ఎంపీటీసీ వెంకన్నబాబు

గోకవరం, మే 7: గోకవరం మండల ం లో వైసీపీకి షాకుల మీద షాకులు తగు లుతూనే ఉన్నాయి. గత ఐదేళ్లుగా ఆపార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ముఖ్య నాయకుల్లో కొంతమంది వైసీపీని వీడుతూ వస్తున్నా రు. పార్టీనుంచి బయటకు వచ్చేవారే తప్పా కొత్తగా ఆపార్టీలో చేరేవారు ఎక్కడా కానరావడంలేదు. తాజాగా మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు, సీనియర్ వైసీపీ నా యకుడు నల్లల వెంకన్నబాబు మంగళవా రం ఆపార్టీని వీడి జనసేన నాయకుడు నాగబాబు సమక్షంలో జనసేనపార్టీలో చేరిపోయారు. గోకవరం గ్రామానికి చెంది న పలువురు దళిత, బీసీ నాయకులు కాకినాడజిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

సారా, బెల్ట్‌షాపులపై దాడి ఇద్దరి అరెస్ట్

రంగంపేట, మే 7: జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి, అడిషనల్ ఎస్పీ పిట్టా సోమశేఖర్ వారి ఆదేశాల మేరకు రంగంపేట ఎస్ఈబి స్టేషన్ పరిధిలో నాటుసారా, బెల్ట్ షాపులపై మంగళవారం దాడులు నిర్వహించినట్లు ఎస్ఈబీ సీఐ ఎస్. రాంబాబు తెలిపారు. రంగంపేట మం డలంలో వెంకటాపురంలో నాటుసారా అమ్ముతున్న దంగేటిరాజు అనే వ్యక్తిని 20 లీటర్ల నాటుసారాతో అరెస్టు చేరసపినట్లు దొడ్డిగుంటలో నాటుసారా తయారు చేస్తున్న చిల్లబోయిన శ్రీను అను వ్యక్తిని 20 లీటర్ల నాటుసారా మరియు 400 లీటర్ల బెల్లపు ఊటతో అరెస్ట్ చేశామని, అలాగే బిక్కవోలు గ్రామంలో మద్యం అమ్ముతున్న అలాగోలు రామలక్ష్మి వద్ద 12 మద్యం సీసాలతో అరెస్ట్ చేశామని, ఈ దాడు లలో ఎస్ఈబి ఎస్.ఐ. జి.అనిల్‌బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారని సీఐ ఎస్.రాంబాబు తెలిపారు.

తడిచి ముద్దయిన ధాన్యం

సీతానగరం, మే 7: సీతానగరం మండలంలో మంగళవారం మధ్యాహ్న ం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రైతులు పండించిన వరి పంటను రోడ్లపై ఆ'బెట్టుకుంటు న్నారు. అకాల వర్షంతో ధాన్యం రాసు లు తడిపి ముద్దయ్యాయి. కష్టపడి పండించిన పంట మంగళవారం ఈదురు గాలులతో కూడి భారీ వర్షం తో తడిసి ముద్దాయ్యాయని రైతులు తేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నగరానికి ఏమైందో చూశారా!

● వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం
● కూటమికి భారీ మెజార్టీ ఖాయం
● రోడ్‌షోలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్


హైటెక్ బస్టాండ్ వద్ద నీటమునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరంసిటీ, మే 7: రాజమహేంద్రవరాన్ని అభి వృద్ధి చేశానని డబ్బాకొట్టాడు భరత్‌రామ్ తీరా గంట న్నర వ ర్షానికే నగరానికి ఎమైందో చూశారా ప్రజలారా, అందుకే అతను చేసింది అభివృద్ధి కాదు 25శాతం కమీషన్ వేట అని తొలినుంచి తాను అంటూనే ఉన్నానని సిటీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాజమ హేంద్రవరంలో ఉదయం 8 నుంచి మ ధ్యాహ్నం 2గంటల వరకు ఆయన, జనసేన సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్‌లతో కలిసి స్థానిక 12, 13, 14, 15, 38, 40, 41 డివిజన్లలో ఆయా డివిజన్ల టీడీపీ ఇంచార్జీలు, మాజీ కార్పొరేటర్లతో రోడ్ షో నిర్వహించారు. ఆయా ప్రాంతా లలో ప్రజలు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు స్వాగతం పలికి గుమ్మ డికాయలు దిష్టితీసి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ప్రజలనుద్దేశించి ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర యువత భవి ష్యత్ నాశనం చేశారన్నారు. కొత్త పరిశ్రమలు రాలేదని, డీఎస్సీ తీస్తామని ఐదేళ్లు మభ్యపెట్టారని, సంక్షేమం కొరవడిందని, ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. రాష్ట్రంలో సాదరణ పరిస్థితులు వచ్చి అభివృద్ధి సాధించి ప్రజలకు సంక్షేమం అందించాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ప్రజలపై అధిక భారాలు మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలన గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు ఇవి రెండు మాత్రం అభివృద్ధి చెందాయని ఎద్దేవా చేశారు. ఎంపీగా దగ్గుబా టి పురందేశ్వరికి కమలం గుర్తుపైన, తనకు సైకిల్ గుర్తు పైన ఓట్లు గెలిపించాలన్నారు. కూటమిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తున్నారని చెప్పారు.

● **ప్రజాధనం నీటిపాలు చేసిన భరత్**

ఎన్నికల ప్రచారం ముగిసే సమయానికి భారీ వర్షం కురిసింది. దీంతో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎన్నికల కార్యాలయానికి చేరుకున్నారు. అటుపై నగరం లో పలు ప్రాంతాలు జలమయం కావడంతో ఆదిరెడ్డి శ్రీని వాస్ బయలుదేరి కంబాలచెరువు హైటెక్ బస్టాండ్‌కు చేరుకున్నారు. అక్కడ పరిస్థితిని పరిశీలించారు. అనంత రం తుమ్మలోవలో పరిస్థితి చూశారు. ఈసందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ అవగాహనలేమితో నగర పాలక సంస్థ సాధరణ నిదులైన ప్రజాధనాన్ని భరత్ రా మ్ నీటిపాలు చేశాడన్నారు. ఈ వర్షానికే నగరమంతా జలమయం కావడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం దారుణమన్నారు. అన్నివీధులు వాటర్ స్ట్రీట్స్‌లను తలపి స్తున్నాయన్నారు. ఒక్కసారి ప్రజాప్రతినిధి అయితేనే భరత్‌రామ్ నగరాన్ని ఇంతలానాశనం చేశాడని ఇంకో సారి అవకాశం ఇస్తే ఇంకేత నాశనం చేస్తాడో అని మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన వెంట టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డిమణి, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకిరా మయ్య, నల్లం శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి బుజ్జి, ఈతల పాటి రవి, చాపల చిన్నరాజు ఉన్నారు.


రోడ్‌షోలో అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు హారతులు ఇస్తున్న మహిళలు


విజయం సాధిస్తున్నామంటూ రోడ్‌షోలో పిడికిలి చూపిస్తున్న ఆదిరెడ్డి


రోడ్ షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్


అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న పురంధరేశ్వరి

అల్లూరిని యువత ఆదర్శంగా తీసుకోవాలి : పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, మే 7 : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను యువత, విద్యార్థులు, ప్రజ లు ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం గోదావరి గట్టున అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జాతీయ అల్లూరి సీతారామరాజు యువ జన సంఘం ఆధ్వర్యంలో జరిగిన శత వర్ధంతి కార్యక్రమంలో పురంధరేశ్వరి పాల్గొన్నారు. అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభు త్వాలు ఏర్పడిన తర్వాత ఏదో ఒక ప్రదానమైన అభివృద్ధికి చిరస్థాయిగా నిలిచిపోయేలా అల్లూరి పేరు పెట్టడం జరు గుతుందని అన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ కర్రి రా మారెడ్డి మాట్లాడారు. సంఘం కార్యదర్శి శివంగి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మాదేటి రవి ప్రకాష్, పలువురు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మూలారెడ్డి జయంతి

అనపర్తి మే 7 : అనపర్తి రాజకీయా లలో రాజకీయ దురందరుడిగా పేరుగాం చిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి 83వ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించి ఆయనకు నివాళులర్పించనున్నారు. నియో జకవర్గంలోని నాలుగు మండలాలలో పార్టీ శ్రేణులు అభిమానుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించునున్నట్లు పార్టీ వర్గాలు తెలి పాయి. అనపర్తి నియోజకవర్గంలో 1983 నుంచి 2009వరకు జరిగిన ఎన్నికలలో ఏడుసార్లు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది అన పర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. నమ్ముకున్న కార్యకర్తలకు రక్షణగా నిలుస్తూ ఆయన అనేకపార్టీల ను ంచి అభిమానులను సంపాదించుకున్నారు.

'ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలి'

రాజానగరం, మే 7 : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022(ఏపీ భూయాజమాన్య హ క్కు చట్టం) తక్షణమే రద్దు చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయ కులు మంగళవారం రాజానగరం తహసీ ల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈసంద ర్భంగా చంటిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం-2022లోని పలు ప్రతిపాదనల దుష్పరిణామాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగం తీవ్ర భ యాందోళనలకు లోనైందన్నారు. తాత ముత్తాతలు, తల్లిదండ్రుల నుంచి వారస త్వంగా సంక్రమించిన స్వార్జితమైన భూ ములు, భవనాలు ఆస్తులపై యాజమాన్య హక్కులు సులువుగా అన్యాక్రాంతం అవు తాయన్న ఆందోళనతో అన్ని వర్గాల రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రధా నంగా టైటిల్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ అపిలేట్ అథారిటీల నియామక సూత్రాలు, వివా దాల రిజిస్టర్ నిర్వహణ, యాజమాన్య హ క్కుల వివాదాల పరిష్కారంలో సివిల్‌కోర్టు ల పాత్రను పూర్తిగా తొలగించడం, రిజిస్ట్రే షన్‌కు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను యజమానులకు అందించకపోవడం, హైకో ర్టులోనే అంతిమ పరిష్కారానికి చూపిన మార్గంతో సగటు రైతుకు అన్యాయం జరు గుతుందన్నారు.

కూటమిని గెలిపిస్తే అరాచక పాలనను అంతం చేస్తాం


చైతన్యరథంపై ప్రచారం చేస్తున్న కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ

● రాజానగరం ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, మే7:రాష్ట్రంలో టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తే అరాచక పాలనను అంతం చేస్తామని రాజానగరం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాజానగరం మండ లంలో చక్రద్వారాబంధం, రాధేయపాలెం, కొత్తవెలుగుబంధ, పాతవెలుగు బంధం, హౌసింగ్ బోర్డు కాలనీల్లో చైతన్య రథంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో యువత జీవితం నాశనమైందన్నారు. రాష్ట్రం అప్పులు పాలైందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. దేశ ప్రధానిగా నరేంద్రమోదీని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కాంబినేషన్‌లో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. మంగళవారం మధ్యాహ్నం 5గ్రామాల్లో జరిగిన రోడ్‌లో అభ్యర్థి బత్తుల పాల్గొన్నారు.

● **బత్తుల వెంకటలక్ష్మి ఇంటింటా ప్రచారం**

జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులతో కలిసి బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకట లక్ష్మిస్థానిక నాయకులతో కలిసి వెళ్లి చంద్రబాబుసూపర్ సిక్స్ పథకాలు వివరించారు. కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై ముద్రించిన కరపత్రాలు అందజేశారు. బలరామకృష్ణ రెండో కుమార్తె బత్తుల వందనాంబిక,పెద్ద కుమార్తె తోటప్రత్యూషదేవి, అల్లుడి తోట పవన్‌కు మార్, వియ్యంకుడు తోట రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలతోకలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక పక్క బలరామకృష్ణ చైతన్య రథంపై నియోజకవర్గంలోని పలుగ్రామా లను చుట్టి వస్తున్నారు.

గ్రామాల్లో బత్తులకు ఘన స్వాగతం

రాజానగరం: జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఎన్నికల ప్రచారం చేశారు. ఓ వైపు వర్షం పడుతున్నా, మరో వైపు మండుటెండలను సైతం లెక్కచేయ కుండా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో వైసీపీకి చెందిన దాకారపు సూరిబాబు తన అనుచరగణంతో మంగళవారం జనసేన పార్టీలోకి చేరారు.




గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బత్తుల వెంకటలక్ష్మి, కుమార్తె బత్తుల వందనాంబిక


గ్రామస్తులతో ప్రచారంలో బలరామకృష్ణ

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
బుధవారం 8 మే 2024 5





సామర్లకోటలో పెరిగిన తుప్పలు



పరదా తీయని జగన్ : కోరుకొండలో బస్ లోపల నుంచే అభివాదం

జగన్ పాతపాటే

- నీరసంగా ప్రసంగం.. కొత్త హామీల ఊసేలేదు
- జగన్ ప్రసంగం .. జనం తిరుగుముఖం
- కోరుకొండలో సీఎం సిద్ధం సభ

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)/కోరుకొండ/రాజానగరం/సీతానగరం, మే 7: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగం చప్పగా సాగింది. రాజానగరం వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎదుట ప్రధాన వీధిలో మంగళవారం సిద్ధం సభ జరిగింది. ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో అత్యధికంగా జనాన్ని తరలించారు. ఒక్కో మండలానికి 50కిపైగా బస్సులు వేసినట్టు చెబుతున్నారు. ఉదయం 10.30 గంటలకే సీఎం జగన్ సభ ఆరంభమవుతుందని చెప్పినా గంట ఆలస్యంగా 11.30 గంటలకు ఆయన ప్రసంగం మొదలైంది. 3 గంటల పాటు మండుటెండలో ప్రజలు అల్లాడిపోయారు. సీఎం జగన్ ప్రసంగం ప్రారంభించిన వెంటనే వెనుదిరిగి బస్సుల వద్దకు వెళ్లిపోయారు.జగన్ ప్రసంగంలో ఐదేళ్లలో తానెంతో చేశానని చెప్పడమే కానీ, ఒక కొత్త పథకం ఊసు ఎత్తలేదు. పాత పాటే పాడారు. చంద్రబాబుపై విమర్శలకు బాగా సమయం కేటాయించారు. తనను దెబ్బతీయడానికి సూపర్‌సిక్స్ మేనిఫెస్టో తెచ్చారని, అది అబద్ధాల మేనిఫెస్టో అని ఆయన చెప్పడానికి ప్రయత్నించారు. 1న పింఛన్లు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా చంద్రబాబువల్లే సకాలంలో ఇవ్వలేదని ఆరోపించారు. కోరుకొండ ఊరులోని ఇళ్లు, షాపులు, భూములకు రిజిస్ట్రేషన్లు లేని సంగతి తెలిసిందే. ఎక్కువ భూములు దేవస్థానానికి చెందడంవల్ల గత ఎన్నికల ముందు రిజిస్ట్రేషన్లు చేయిస్తామని మాటిచ్చారు. కానీ ఎవరూ ఊహించకుండా ఎన్నికల షెడ్యూల్ ముందుగానే వచ్చేయడంవల్ల వీటి పని మధ్యలో ఆగిపోయిందని, తాను మళ్లీ నెగ్గిన తర్వాత పూర్తి చేస్తానని ప్రకటించడం గమనార్హం. ఇక్కడ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను గెలిపిస్తే ఏకంగా రాజా తల్లి, తమ్ముడుతో పాటు రాజా, గణేష్ సతీమణులు కలిపి మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలుగా పనిచేస్తారని చెప్పడం చర్చనీయాంశమైంది. వైసీపీకి ఓటు వేస్తేనే పథకాలు కొనసాగుతాయన్నారు. రెండు కిలోమీటర్ల దూరంలో బస్సులు ఆపేయడంతో జనం నడవడానికి ఇబ్బంది పడ్డారు. జగన్ ప్రసంగం మొదలు పెట్టగానే చాలా మంది తిరుగుముఖం పట్టారు. సీఎం ప్రసంగం ముగించే సమయంలో గాలి, వాన ఆరంభమైంది. సీఎం సభ కారణంగా కోరుకొండలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యుత్ నిలిపివేశారు. దీంతో కోరుకొండ, జంబూపట్నం గ్రామస్తులు అవస్థలు పడ్డారు. సిద్ధం సభకు వచ్చిన సీతానగరం మండలం సింగవరం గ్రామానికి చెందిన మోర్త శ్యామ్‌కుమార్ వానకు తడవకుండా ఉండడానికి అంబేడ్కర్ విగ్రహం శ్లాబ్ కిందకు వెళ్లగా అది కూలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు పృథ్వీరాజ్ తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు.



ఉండలేం..వినలేం : సభ జరుగుతుండగానే బస్టాండ్ వద్దకు చేరిన జనం

పేదింటికి జగన్ చెద!



చూడు..గూడు : నిడదవోలులో శిథిలావస్థకు చేరిన టిడ్కో ఇళ్లు

రామచంద్రపురంలో చెద పట్టిన తలుపులు

పేదింటిని జగన్ దగా చేశాడు.. కక్షతో చెదలు పట్టించాడు.. ఐదేళ్ల కిందట తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 80 నుంచి 90 శాతం నిర్మాణం పూర్తయిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వకుండా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయించాడు.. నాలుగేళ్ల తరువాత తాపీగా ఎన్నికల వేళ లబ్ధిదారులకు ఇచ్చారు. ఏదో అంతా మేమే చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు.. అసలు విషయం చూస్తే.. అధికారం చేపట్టిన వైసీపీ కేవలం టీడీపీ ప్రభుత్వం కట్టిందన్న కక్షతో ఆ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నాలుగేళ్ల పాటు ఆటలాడుకుంది. దాంతో గోడలు పగుళ్లివ్వడం, విద్యుత్ వైర్లు, పరికరాలు చోరీకి గురికావడం, గుమ్మాలు, ఇతర సామగ్రి దెబ్బతినడం వంటివి చోటుచేసుకున్నాయి. ఇప్పుడు అపార్ట్‌మెంట్లల్లోకి గృహప్రవేశం చేసినవారు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. సౌకర్యాలు లేక, దుర్గంధపూరిత వాతావరణంలో ఉండలేక అవస్థలు పడుతున్నారు.

- పేదల గూడు.. వైసీపీ నిర్లక్ష్యం చూడు
- టీడీపీ కట్టిందన్న కక్షతో తీవ్ర నిర్లక్ష్యం
- శిథిలమవుతున్న టిడ్కో అపార్ట్‌మెంట్లు
- సొంతిల్లు సమకూరిందన్న ఆనందం ఆవిరి
- లబ్ధిదారుల అవస్థలు
- వైసీపీ పగ ఫలితమిది



పిఠాపురంలో టిడ్కో గృహాలు

పిఠాపురాన వసతుల లేమి..

పిఠాపురం, మే 7: పేదలను జగన్ దగా చేశాడు.. ఒక్క చాన్స్ అంటే నమ్మి గెలిపిస్తే వారికే పంగనామాలు పెట్టాడు. పూర్తయిన ఇళ్లకు నాలుగేళ్ల చెదలు పట్టించాడు.. చివరికి రేపుమాపూ అంటూ ఎన్నికల వేళ నాలుగేళ్ల తరువాత ఇచ్చాడు. అయితే ప్రస్తుతం కొంత మంది పేదల్లో సొంతింటిలోకి వచ్చామన్న ఆనందం మచ్చుకైనా కానరావడం లేదు. అద్దె ఇంట్లోనే ఉంటే బాగుండేది. లక్షలాది రూపాయలు వడ్డీ రూపంలో నష్టపోయి కష్టాలు కొని తెచ్చుకున్నామన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని టిడ్కో అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న వారందరి పరిస్థితీ ఇదే. కనీస నిర్వహణ లేక.. సమస్యలు ఎవ్వరు పట్టించుకోక వారు ఇబ్బందులకు గురవుతున్నారు. పిఠాపురం-గొర్స రోడ్డులో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 864 అపార్ట్‌మెంట్లు నిర్మించారు. వీటిని మూడు రకాల విస్తీర్ణాల్లో నిర్మించి లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో అపాకేటాయించారు.ఈలోగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నాలుగేళ్ల పాటు వాటిని పట్టించుకోకుండా వదిలేశారు. ఇటీవల 441 మంది లబ్ధిదారులు రుణాలు పొందేందుకు అర్హత పొందగా, అందులో 350 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి అపార్ట్‌మెంట్లు అప్పగించారు. కనీస వసతుల్లే ఇబ్బందులు పడుతున్నారు.



పిఠాపురంలో పెరిగిన తుప్పలు



కొవ్వూరులో నిరుపయోగంగా గృహాలు

రాజమహేంద్రవరంలో దగా..దగా..

రాజమహేంద్రవరం మే 5 (ఆంధ్రజ్యోతి)/కొవ్వూరు: గత టీడీపీ హయంలో పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్ళను లబ్దిదారులకు అప్పగించడంలో వైసీపీప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఇళ్ళు 2019లోనే పూర్తయినా లబ్ధిదారులకు ఇటీవలే కొన్ని అప్పగించారు. మౌలిక సదుపాయాలు పూర్తి కాలేదు. ఇళ్ళలోకి దిగకుండానే బ్యాంక్ వాయిదాలు చెల్లించాలి నోటీసులు ఇస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 16,304 నిర్మించగా ఇంత వరకు వంద మంది మాత్రమే ఇళ్ళలో ఉన్నారు. ఇళ్ళలో లేనివారికి బ్యాంక్ నోటీసులివ్వడం గమనార్హం. నిడదవోలు 1158 ఇళ్లు, కొవ్వూరులో 480 ఇళ్లు నిర్మించినా లబ్ధిదారులకు అప్పగించలేదు.



అల్లవరంలో టిడ్కో ఇంటి రోడ్డుపై మురుగునీరు

అల్లవరంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

అల్లవరం, మే 7: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులోని టిడ్కో భవనాల్లో సమస్యలు తిష్టవేశాయి. ఇక్కడ రూ.113 కోట్లతో 2019 ఫిబ్రవరి 9న టిడ్కో భవనాలు ప్రారంభించారు. 1,632 కుటుంబాలు నివసించేలా భవనాలు నిర్మించినా 545 కుటుంబాలు మాత్రమే నివసిస్తున్నాయి. తాగునీటి సమస్య అధికంగా ఉంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు పారట్లేదు. వర్షాకాలంలో వైనతేయ వరదనీరు పోటెత్తడంతో రోడ్లు మునుగు తున్నాయి. సి-6 భవనంలో స్లాబ్ లీకేజీ అవుతోంది. అసాంఘిక కార్యకలపాలకు కొన్ని ప్లాట్లు అడ్డాగా మారాయి.

పెద్దాపురం, సామర్లకోటలో ఇళ్లెప్పుడిస్తారో..

సామర్లకోట/పెద్దాపురం, మే 7 : పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం,సామర్లకోట పట్టణాల్లో 4,368 టిడ్కో గృహాలు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయి. రెండు పట్టణాల్లోనూ లబ్ధిదారులు గత ప్రభుత్వ హయాంలోనే సామూహిక గృహప్రవేశాలు చేసుకున్నారు. ఈలోపు ఎన్నికలు రావడంతో లబ్ధిదారులకు స్వాధీనం చేయలేకపోయారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అప్పగించకుండా తాత్సారం చేసింది. సామర్లకోటలో జగ్గమ్మగారిపేట లేఅవుట్ లో 272 ఫ్లాట్‌లు, ఉప్పువారి సత్రం వద్ద 361 ఫ్లాట్‌లు నిర్మించారు. వీటిలో ఇప్పటివరకూ కేవలం 33 ఫ్లాట్‌లను మాత్రమే లబ్ధిదారులకు స్వాధీనపరిచారు. పెద్దాపురం పట్టణ శివారు వాలు తిమ్మాపురం వెళ్లే రహదారిలో మొదటి విడతలో 1728, రెండో విడతలో 1585 ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. మొదటి విడతలో నిర్మించిన ఇళ్లలో 1460 మందికి మాత్రమే పంపిణీ చేశారు. మిగిలినవాటిని ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి. ఆయా గృహసముదాయాల్లో మౌలిక వసతులను పూర్తిగా విస్మరించారు. పైగా నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారు.



రామచంద్రపురంలో తుప్పల్లో వ్యాయామ పరికరాలు

రామచంద్రపురాన చెదలు

రామచంద్రపురం (ద్రాక్షారామ), మే 7: పేదలకు తక్కువ ఖర్చుతో గృహాలు అందించాలన్న ఉన్నతాశయానికి చెదలుపట్టింది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో గృహ నిర్మాణాలు పూర్తయినప్పటికీ తదుపరి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించకపోవడంతో ఇప్పటికీ పలు ప్లాట్లు లబ్ధిదారులకు అందలేదు. రామచంద్రపురంలో తొలివిడత నిర్మించిన 1098 ప్లాట్లలో చాలా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. తలుపులు, గుమ్మాలు పూర్తిగా చెదలుపట్టి ఊడిపడిపోయాయి. బ్యాంకు రుణాలకు డాక్యుమెంటేషన్ పూర్తికాకపోవడం, వివిధ కారణాలతో ప్లాట్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయలేదు. దీంతో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న గృహాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. అయినా పట్టించుకునేవారే లేరు.

నిడదవోలులో ఐదేళ్లుగా ఇంతే!

నిడదవోలు, మే 7: గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పేదలందరికీ గృహాలు అందించాలనే లక్ష్యంతో నిడదవోలు పట్టణం తీరుగూడెం సమీపంలో 2017-18 సంవత్సరంలో 1152 మందికి టిడ్కో గృహాలు నిర్మించారు. నిర్మాణాలు పూర్తి కావొస్తున్న దశలో లబ్ధిదారులకు ఇళ్ళ కేటాయింపులు చేశారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే టిడ్కో గృహాల నిర్మాణాల పనులు నిలిచిపోయాయి. నేటికీ లబ్ధిదారులకు అందించకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. టిడ్కో గృహాల కోసం పేదలైన లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ఈ ఐదేళ్లలో ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

వరదలా వానొచ్చే..





రైతుల పరుగో పరుగు : కొవ్వూరులో పంటను ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

4153 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పడ్డాయ్..

రాజమహేంద్రవరం,మే 7(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో 4153 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. జిల్లాలో మొత్తం పీవోలు,ఏపీవోలు 3527 మంది ఉండగా,ఓపీలు 4865 మంది ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 1091 మంది ఉన్నారు. మైక్రో అబ్జర్వర్లు 342 మంది, అత్యవసర సేవల ఉద్యోగులు 342 మంది, పోలీసులు 1821 మంది ఉన్నారు. మిగతా వారంతా ఓటు వినియోగించుకోవాల్సి ఉంది. 85 ప్లస్, పీడబ్ల్యూడీ ఓటర్లు 1306 మంది ఉండగా 1268 మంది ఓటేశారు.బుధవారం హోం ఓటింగ్ జరగనుంది.



ఇంతలా వాన : రాజమండ్రి కృష్ణానగర్‌లో వాన నీటిలో కొట్టుకుపోతున్న కారు

రాజమండ్రిలో కురుస్తున్న వాన

వరుణదేవుడు ఒక్కసారిగా ఉరుములా వచ్చి పడ్డాడు.. అప్పటి వరకూ ఎండ బయటకు వెళ్లాలంటేనే భయం భయంగా ఉంది.. ఎందుకంటే భానుడు అంతలా మండిపడుతున్నాడు.. ఉక్కబోతతో జనం అల్లాడిపోతున్నారు.. అంతే ఎక్కడి నుంచో వచ్చిందో ఎలా వచ్చిందో ఒక్కసారిగా ఆకాశం నల్లగా మారిపోయింది.. వానపడుతుందని ఊహించలేదు.. కాసేపటికి చిన్నచిన్నగా చినుకులు ఆరంభమయ్యాయి.. అలా అలా పెరుగుతూ వరుణదేవుడు విజృంభించాడు.. నిండు వేసవిలో.. మండుతున్న ఆకాశం నుంచి చల్లని చినుకులతో విరుచుకుపడ్డాడు. మంగళవారం మిట్ట మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకూ చినుకులు పడుతూనే ఉన్నాయి.. గంట సేపు మాత్రం వాన విశ్వరూపం చూపింది.. ఎంతలా అంటే రాజమహేంద్రవరం కృష్ణానగర్‌లో వాన నీరు ధాటికి ఒక కారు కొట్టుకుపోయింది.. కాస్త దూరం వెళ్లి ఆగింది. తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరం, కొవ్వూరు, గోపాలపురం, నల్లజర్ల , ఉండ్రాజవరం, పెరవలి, తాళ్లపూడి మండలాల్లో పెద్ద ఎత్తున వాన కురిసింది. తాళ్లపూడి మండలం బల్లిపాడులో పిడుగు పడి ఒక వృద్ధుడు మృతి చెందాడు. ఎండతో అల్లాడిపోతున్న జనానికి కాస్త ఉపశమనంగా అనిపించినా.. రైతులు మాత్రం పంటను కాపాడుకోవడానికి ఉరుకులు పరుగులు పెట్టారు. -వివరాలు జీన్‌లో..



నందమూరులో బైక్‌పై కూటమి అభ్యర్థి ముప్పిడి ప్రచారం



పశివేదలలో రోడ్ షో చేస్తున్న కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి కుమార్తె నివేదిత

వైసీపీ రాక్షస పాలనకు ఓటుతో బుద్ధి చెప్పండి

కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, మే 7 : వైసీపీ రాక్షసపాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు మండలం నందమూరు, పశివేదల, పంగిడి, దేచర్ల గ్రామాల్లో మంగళవారం ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరిల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల నేతృత్వంలో ప్రకటించిన మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు మేలు చేస్తుందన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు.రాష్ట్రం బాగుపడాలంటే కూటమికి పట్టం కట్టాలన్నారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు (ముప్పిడి వెంకటేశ్వరరావు) సైకిల్ గుర్తుపై,పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే ఎన్డీఏ కూటమి ఏర్పడిందని ఆశీర్వదించాలని ఎన్టీఆర్ మనవరాలు,పురందేశ్వరి కుమార్తె నివేదిత అన్నారు.పశివేదల గ్రామంలో మంగళవారం ప్రచారంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కంటిపూడి శ్రీను, కంటిపూడి గోపిచంద్,సుధాకర్, సురేష్,పొట్రు సిద్దు, కొప్పాక విజయకుమార్,పీకే.రంగారావు,పెరుగు పోతురాజు, కోమటి కృష్ణంరాజు,ముద్దుకూరి వెంకటేశ్వర్లు, పశివేదలలో సర్పంచ్ తుంపల్లి సింహాచలం,గారపాటి రామచంద్రరావు, శ్రీనివాసరావు,బేతిన నారాయణ, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్లు అత్యంత

బాధ్యతాయుతంగా ఉండాలి

శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం కల్చరల్ మే 7: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మైక్రో అబ్జర్వర్లు అత్యంత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు. మంగళవారం స్థానిక వెంకటేశ్వర ఆనం కళాకేంద్రలో మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలపై సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, కమల్‌కాంత్ సరోజ్ స్వయంగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు విధి నిర్వహణలో అలసత్వానికి తావివ్వకూడదని అన్నారు. సూక్ష్మ పరిశీలకులు ఎప్పటికప్పుడు సాధారణ పరిశీలకులకు నేరుగా నివేదికలు నివేదించాలన్నారు. పోలింగ్ బూత్ స్థితి తదితర అంశాలపై పోలింగ్ సమయంలో పోలింగ్ ఏజెంట్లు, ఎన్నికల ఏజెంట్లు, ఓటర్లు చేసిన ఫిర్యాదులు గమనించి ఫిర్యాదుల తీవ్రత, స్వభావాన్ని అర్థం చేసుకొని తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 13న పోలింగ్ సమయానికి ముందుగానే మాక్ పోలింగ్ ఉదయం 5:30గం.కు పోలింగ్ ఏజంట్ల సమక్షంలో నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లలో జరిగే ప్రతి అంశాన్నీ నిశితంగా పరిశీలించి, ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రిసైడింగ్ ఆఫీసర్‌కు వెంటనే తెలియజేసి వాటిని సరిజేసే చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ చెప్పారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

పలుచోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ప్రచారం

తాళ్లపూడి, మే 7: కూటమి అభ్యర్థులకు మద్దతుగా తాళ్లపూడిలో బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎం మిషన్లు చూపిస్తూ ఓటు ఎలా వేయాలో చూపించి అవగాహన కల్పించారు. ఎంపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అయితం మణికంఠ, కలిశెట్టి సన్యాసినాయుడు, బండారు నాగకుమారి, గునుపూడి కుమార్, రాజు, జనపాల సతీష్, ఈత రాజు, కేతమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. అన్నదేవరపేటలో యువగళం టీం సభ్యులు కాకర్ల సత్యేంద్ర, ఎమ్మార్పీఎస్ సభ్యులతో కలిసి ప్రచారం చేపట్టారు. వానను సైతం లెక్కచేయక ఓటర్లకు నమూనా ఈవీఎంలతో అవగాహన కలిగించారు. అలాగే యువత భవిష్యత్, రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో గెడ్డం వినోద్ కుమార్, కొడమంచిలి జాన్, కూచిపూడి గణపతి, పి.రాజు పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలోని ఆవపాడులో జనసేన సర్పంచ్ అచ్యుత సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ, జనసైనికులు సమష్టిగా ప్రచారం చేశారు. చీపురుగూడెంలో టీడీపీ అధ్యక్షుడు చెల్లు పెద్దరామన్న, ఎంపీటీసీ రావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో జనసైనికులు, బీజేపీ కార్యకర్తలు ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజుకు ఓట్లు వేసి గెలిపించాలని నమూనా ఈవీఎంలతో ఇంటింటికీ వెళ్లి కోరారు.

పెరవలి: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు మోడల్ ఈవీఎంలతో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గేష్‌కు, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వర్షం వచ్చినప్పటికీ గ్రామాల్లో గొడుగులు వేసుకుని ప్రచారం నిర్వహించారు.

జనసేనలో ఇద్దరి చేరికలు నిలిపివేత

నిడదవోలు, మే 7: ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామానికి చెందిన రాంపల్లి దివాకర్, పసలపూడి గ్రామానికి చెందిన బలుసు పద్మనాభం జనసేన ప్రచారంలో భాగంగా పార్టీలో చేరారని అయితే ఆయా గ్రామాల జనసేన, టీడీపీ కార్యకర్తల నిర్ణయం మేరకు వారిద్దరి చేరికను నిలిపివేసినట్టు జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు ఓ ప్రకటన విడుదల చేసినట్టు నిడదవోలు జనసేన పార్టీ కార్యాలయం తెలిపింది.

గ్రామాల్లో వైసీపీకి ఆదరణ కరువు

గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి


అనంతపల్లిలో మాట్లాడుతున్న మద్దిపాటి

నల్లజర్ల, మే 7: గ్రామస్థాయిలో వైసీపీపై ఆదరణ లేదని, ల్యాండ్ టైటిలింగ్ అనే పదం వాడితే చాలు జగన్‌కు గుండె దడ పట్టుకుంటుందని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మంగళవారం వెస్ట్, ఈస్ట్ చోడవరం, గుండేపల్లి, తెలికిచర్ల, అనంతపల్లి, అచ్చన్నపాలెం, నల్లజర్ల, ప్రకాశరావుపాలెం, ఆవపాడు గ్రామాల్లో మంగళవారం మద్దిపాటి వెంకట్రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూ హక్కు చట్టం ద్వారా దళితులు అనుభవిస్తున్న అసైన్డ్, 99 కౌలు భూములను లాక్కుంటాడన్నారు. ఈఈఎం నమూనాలపై గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు అవగాహన కలిగించాలన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో విజయం సాధించి నియోజకవర్గాన్ని చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇస్తానన్నారు.

13న వ్యాపార సంస్థలకు సెలవు

రాజమహేంద్రవరం అర్బన్, మే 7: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈనెల 13వ తేదీ పోలింగ్ రోజున అన్ని వ్యాపార సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్టు రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ కార్యదర్శి మద్దుల మురళీకృష్ణ తెలిపారు. భారత ఎన్నికల శాఖ, సాధారణ పరిపాలన శాఖ ఆంధ్రప్రదేశ్ వారి షెడ్యూల్ మేరకు ఆ రోజున వేతనంతో కూడిన సెలవు ప్రకటించామని, వ్యాపారస్తులంతా తమ షాపులను మూసివేయాలని కోరారు.

మా పేర్లు ఎక్కడ?

- నిర్వాహకులను నిలదీసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు
- ఓటింగ్‌లో రెండో రోజూ గందరగోళమే


జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో అధికారులను నిలదీస్తున్న ఓటర్లు

గోపాలపురం, మే 7: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో రెండో రోజు గందరగోళం నెలకొంది. మొదటి రోజు గోపాలపురం నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఆయా ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం 8గంటలకే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. అయితే అక్కడ తమ పేర్లు జాబితాలో కనిపించకపోయేసరికి హైరానపడ్డారు. ఉదయం 8.30కు ప్రారంభించాల్సిన బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 3.30కు ప్రారంభించారు. రెండో రోజు బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను బీఆర్ అంబేడ్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాల నుంచి తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. బ్యాలెట్ ఓటు వేసేందుకు ఆయా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఉద్యోగులు మొదట గురుకుల పాఠశాలకు వెళ్లి అక్కడ నుంచి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. 2వ రోజు జాబితాలో తమ పేర్లు కనిపించకపోయే సరికి బ్యాలెట్ ఓటర్లు నిర్వాహకులను నిలదీశారు. చేసేదేమి లేక గోపాలపురం నియోజకవర్గ పరిధిలో పని చేసే వారికి మాత్రమే మంగళవారం బ్యాలెట్ ఓటు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని, మిగిలిన వారు బుధవారం రావాలని తెలపడంతో అక్కడికి వచ్చిన వారంతా ఆగ్రహంతో ఊగిపోయారు. ఉద్యోగుల ఓట్లు ప్రభుత్వానికి అనుకూలంగా పడవనే దురుద్దేశంతోనే పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను గందరగోళం సృష్టిస్తున్నారని ఓటు వేసేందుకు వచ్చిన పలువురు చెబుతున్నారు.

సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గోపాలపురం, మే 7: చిట్యాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రేడ్ 5 సెక్రటరీకి అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నేటికీ అందని పింఛన్ల పేరుతో మంగళవారం ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో కె.రమేష్ స్పందించారు. చిట్యాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అబ్బులతో పాటు పర్యవేక్షణ లోపం ఉందని గ్రహించిన సచివాలయం గ్రేడ్ 5 సెక్రటరీ సింధూను గోపాలపురం ఎంపీడీవో కార్యాలయానికి రావాలని ఆదేశించారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి

కొవ్వూరు, మే 7: అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమాన్ని కొవ్వూరులో నిర్వహించారు. మెయిన్‌రోడ్‌లోని ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి మంగళవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుం దరబాబు ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలు: నిడదవోలులోని గాంధీనగర్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సీపీఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు, మాజీ సైనికుడు బొచ్చా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో వాసవి-వనితా క్లబ్ సేవలు

నిడదవోలు, మే 7: నిడదవోలులోని వాసవి-వనితా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాసవి వనితాక్లబ్ రీజినల్ చైర్‌పర్సన్ జయవరపు లక్ష్మి మాట్లాడుతూ వాసవి వనితాక్లబ్ సమాజ సామాజిక సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు సింహాద్రి శిరీష, గొల్లపూడి గాయత్రి, జవ్వాది శిరీష, మణి, అమ్మాజీ, పుష్పవతి, మాధురి, కోట శివరామకృష్ణ, మాజేటి కామేశ్వరరావు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో డీఆర్ఎం తనిఖీ


స్లీపర్లు మార్పు చేస్తున్న పనులను పరిశీలిస్తున్న డీఆర్ఎం నరేంద్ర

రాజమహేంద్రవరం, మే 7(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి రైల్వే స్టేషన్లో డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. రెండో ప్లాట్‌ఫాం ట్రాక్‌పై గూడ్స్ రైలు ప్రయాణిస్తూ సోమవారం పట్టాలు తప్పిన విషయం విదితమే. ఈ ప్రదేశాన్ని డీఆర్ఎం సహా ఉన్నతస్థాయి బృందం పరిశీలించింది. ట్రాక్‌ని డీఆర్ఎం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాక్ కింద స్లీపర్లు(సిమెంటు దిమ్మెలు) మార్పు చేస్తున్న పనుల తీరును పరిశీలించారు. అనంతరం స్థానిక అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. రైల్వే సేఫ్టీ విషయంలో అన్ని విభాగాల సిబ్బందీ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రమాద పరిస్థితిని ఎవరు గమనించినా వెంటనే అధికారులకు తెలియజేసి నివారణా చర్యలు చేపట్టడం బాధ్యతగా భావించాలన్నారు. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంపై ఉన్నతస్థాయి నివేదిక అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీనియర్ డీఈఎన్ వరుణ్‌బాబు, సీనియర్ డీవోఎం నరేంద్ర వర్మ, డీఈఎన్ రవికుమార్, ఏడీఈఎన్ గణేషన్, ఎస్ఎంఆర్ రంగనాథ్, సీటీఐ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


ట్రాక్ ప్రాంతాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

తల్లి మందలించిందని యువకుడి ఆత్మహత్య



కొవ్వూరు, మే 7: తల్లి మందలించడంతో మనస్తాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ జుబేర్ మహ్మద్ తెలిపారు. కొవ్వూరులోని శ్రీరామకాలనీకి చెందిన మందా ఆనందబాబు (32) చెడు వ్యసనాలకు బానిసై అల్లరిగా తిరుగుతుండడంతో ఈ నెల 6న తల్లి మహాలక్ష్మి మందలించింది. మనస్తాపానికి గురయిన ఆనందబాబు కొవ్వూరు-వాడపల్లి రోడ్‌లోని ఏరినమ్మ ఘాట్ ఇసుకర్యాంపు సమీపంలోని తుప్పల్లో చెట్టుకు ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పిడుగు పడి వ్యక్తి మృతి



తాళ్లపూడి, మే 7: మండలంలోని బల్లిపాడు గ్రామంలో పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం బల్లిపాడుకు చెందిన కవల నాగేశ్వరరావు(55) మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆతడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగవారం బల్లిపాడు లంకలో మేకలను మేపుతుండగా నాగేశ్వరరావు సమీపంలో పిడుగు పడింది. దగ్గరలో ఉన్నవారు చూసి కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారని గ్రామస్థులు తెలిపారు.

ఎస్ఈబీ దాడుల్లో ఇద్దరి అరెస్టు

దేవరపల్లి, మే 7: దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో మంగళవారం దాడులు నిర్వహించినట్టు సీఐ కేవీ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా దేవరపల్లి మండలం దుద్దుకూరులో 20లీటర్ల సారాతో వ్యక్తిని అరెస్టు చేశామని, మండల కేంద్రమైన గోపాలపురంలో 10 మద్యం సీసాలతో ఒక మహిళను అరెస్టు చేశామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్టు సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్ఐ సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

దళితులకు వైసీపీ ప్రభుత్వం తీరని ద్రోహం

- ఓటుతో గద్దె దింపి ఇంటికి సాగనంపాలి
- దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్రాధ్యక్షుడు చెట్టే రాజు


చాగల్లులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చెట్టే రాజు

చాగల్లు, మే 7: దళితులకు తీరని ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్రాధ్యక్షుడు చెట్టె రాజు అన్నారు. మంగళవారం చాగల్లులో దళితులకు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలపై ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, తెలుగు యువత నాయకుడు నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు అమలు చేసే 27 పథకాలను రద్దు చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దళితులను మోసం చేశారని విమర్శించారు. దళితుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని, వాటిపై కనీసం నోరు విప్పి మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును పక్కన కూర్చోబెట్టుకోవడం, సీతానగరంలో ప్రసాద్‌కి శిరోముండనం జరిగితే నిందితులపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అంబేడ్కర్ విదేశీ విద్య పథకాలకు ఆయన పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. దళితులను దగా చేసిన ప్రభుత్వాన్ని ఓటుతో గద్దె దింపి ఇంటికి సాగనంపాలని కోరారు. తెలుగేదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే దళితులకు భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కోడి సుజన్‌కుమార్, గాలింకి రాము, పవన్, ఆనంద్‌బాబు, బొల్లిపో సుధీర్, మైనార్టీ సెల్ నాయకులు అన్వర్‌బాషా, అల్తాఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

గోపాలపురం, మే 7: దేశంలో, రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో పని చేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్ అన్నారు. కరిచర్లగూడెం, జగన్నాథపురం గ్రామాల్లో మంగ ళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతో పేద, మధ్య తరగతి ప్రజల మనోభావాలకు అడ్డంకులు ఏర్పడతాయని, కులాల మధ్య చిచ్చుపెట్టి అధికారం పొందేందుకు ఎన్నో మాయ మాటలు చెబుతున్నారని మార్టిన్ లూథర్ అన్నారు. నిన్నమొన్నటి వరకు గుర్తుకు రాని రాష్ట్ర అభివృద్ధి డబులింజన్ సర్కార్‌తో సాధ్యపడుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విభజన హామీలు అమలు చేయడంతో పాటు పోలవరం, అమరావతి నిర్మాణం పరుగులు పెడుతుందని అన్నారు. కార్యక్రమంలో సతీష్‌బాబు, మటపర్తి రామ్మోహనరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించండి

టీడీపీ-జనసేన-బీజేపీ నిడదవోలు అభ్యర్థి దుర్గేష్


ఉండ్రాజవరం: పసలపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుర్గేష్

ఉండ్రాజవరం, మే 7: కూటమి ఎమ్మెల్యే నిడదవోలు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధితక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ కోరారు. మంగళవారం మండలంలోని పసలపూడి, రెడ్డి చెర్వు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూవైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధికి సహకరించి, గ్లాసు గుర్తు, కమలగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే శేషారావు మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని, తిరిగి అభివృద్ధిలో పయనించాలంటే చంద్రబాబు నాయకత్వం అవసరమని, ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బోగవల్లి ప్రసాద్, సింహాద్రి రామకృష్ణ, బలుసు వెంకటరత్నం, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నిడదవోలులో ప్రచారం చేస్తున్న ఈలి శ్రీరంగప్రియ

నిడదవోలు: నిడదవోలులోని లింగంపల్లిలో కందుల దుర్గేష్ కుమార్తె ఈలి శ్రీరంగప్రియ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఏకకాలంలో జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గేష్‌కు గాజుగ్లాసు గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో కొమ్మిన వెంకటేశ్వరరావు, బండి గోపాలకృష్ణ, పోలిరెడ్డి వెంకటరత్నం, తిరుపతి సత్యనారాయణ, బండి సత్యనారాయణ, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ ఐక్యతను విస్మరించిన ప్రధాని మోదీ

ఏఐసీసీ సెక్రటరీ, ఐఓసీ చైర్మన్ కృష్ణ


ముస్లింలతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

రాజమహేంద్రవరం సిటీ, మే 7: ప్రధాని నరేంద్ర మోది దేశ ఐక్యత, సమర్ధతను పక్కన పెట్టి విదేశీ పర్యటనలకే పరిమితమయ్యారని ఏఐసీసీ సెక్రటరీ, ఐఓసీ చైర్మన్ ఆరతి కృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ తన పాలనలో విదేశీ పర్యటనలు, ఆయన సొంత లాభాలు చూసుకున్నాడన్నారు. ఏపీకి అన్యాయం చేశారని, ఇప్పుడు మళ్లీ అధికారం కోసం వచ్చారని ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఎంపిగా గిడుగు రుద్రరాజును గెలిపించాలని కోరారు. రుద్రరాజు మాట్లాడుతూ మోదీ ఏ ముఖం పెట్టుకుని ఆంధ్రాకు వచ్చారని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు పూర్తికాలేదని, ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేదని, విభజన హామీలు ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా నగరంలోని ముస్లింలను గిడుగు రుద్రరాజు, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడా వెంకట్ కలిశారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. 9 గ్యారెంటీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని రుద్రరాజు కోరారు.

అకాల వర్షం

- నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు
- స్తంభించిన జనజీవనం
- నేలకూలిన చెట్లు, అరటితోటలు
- తడిసిన మొక్కజొన్న పంట
- ఆందోళనలో అన్నదాతలు


పెరవలిలో కొబ్బరి చెట్టు పడి విరిగిపడిన కరెంటు స్తంభం

ఉండ్రాజవరం/దేవరపల్లి/నల్లజర్ల/పెరవలి/గోపాలపురం మే 7: పలు ప్రాంతాల్లో మంగళవారం అకాల వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండలు దారెత్తించాయి. మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం వరకు కురవడంతో వాతావరణం చల్లబడింది. కొన్ని రోజులుగా వేసవి ఎండలు రికార్డుస్థాయిలో కాస్తున్నాయి. దీంతో ప్రజలు వేడిమిని తాళలేక ఆపసోపాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడడంతో ఉపశమనం పొందారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కాలనీల్లో వర్షపు నీరు చేరి ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. అకాల వర్షంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసిపోవడంతో ఆరుగాలం పండించిన పంటకు నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. అయితే ఈ వర్షంతో పామాయిల్, కొబ్బరి, కోకో పంటలకు మేలు జరుగుతుంది. ఉండ్రాజవరం మండలంలో ఈదురు గాలులకు చెట్లు, అరటి తోటలు నేలకు ఒరిగాయి. ఉండ్రాజవరం-తణుకు రోడ్డులో స్థానిక సుదీంద్ర ఆశ్రమం వద్ద రోడ్డుపై భారీ వృక్షం పడిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం ఏర్పడింది. వాహనాలు పెట్రోలు బంక్ పక్కన ఉన్న తాడిపర్రు వెళ్లే రోడ్డు మార్గాన వెళ్లి నానా అవస్థలు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో వరి ధాన్యం రోడ్లపై ఉండడంతో తడిసిపోయింది. రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ధాన్యం ఒబ్బిడి చేసుకునేందుకు కొన్నిచోట్ల అవకాశం లేకుండాపోయింది. అరటి తోటలకు కొన్ని గ్రామాల్లో నేలకు ఒరిగాయి.


కొవ్వూరులో రహదారిపై చేరిన వర్షపు నీరు

నల్లజర్లలో భారీ వర్షం పడింది. రహదారులపై నీరు చేరింది. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు మొక్కజొన్న పంటను పోగు చేసి వాటిపై టార్పాలిన్లు కప్పి భద్రపర్చారు. అయితే ఈదురు గాలులకు టార్పాలిన్లు ఎగిరిపోవడంతో అక్కడక్కడ మొక్కజొన్న పంట తడిసిపోయింది. మామిడికాయలు నేలరాలాయి. పెరవలి మండలంలో అరటి చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల కొబ్బరి చెట్లు, తాడిచెట్లు విరిగి విద్యుత్ తీగలుపై పడడంతో మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మల్లేశ్వరం, ఖండవల్లి, ముక్కామల, కాకరపర్రు, తీపర్రు ప్రాంతాల్లో వందలాది ఎకరాల్లో అరటి తోటలు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల ధాన్యం తడిచిపోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గోపాల పురం మండలంలో ఒక మోస్తారు వర్షాలు కురిసాయి. భీమోలు, నందిగూడెం తదితర ప్రాంతాల్లో కళ్లాలపై ఆరబెట్టిన మొక్కజొన్న తడిచింది. పొగాకు పంటలు చివరి దశలో తడిచిపోయాయి.


ఉండ్రాజవరం- తణుకు మార్గంలో రోడ్డుపై పడిన భారీ వృక్షం


గోపాలపురం: భీమోలులో తడిచిన మొక్కజొన్న


పెరవలి: తీపర్రులో విరిగిన అరటి తోట


పెరవలి: తీపర్రులో కారుపై విరిగి పడిన మామిడిచెట్టు


నల్లజర్లలో మొక్కజొన్న పంటపై టార్పలిన్ కప్పుతున్న రైతులు